# ఖాళీ స్థలం కనిపిస్తే కబ్జా

**అడిగితే అధికార పార్టీలో బడానేతల పేర్లు చెబుతున్న కబ్జాదారులు**

**ప్రజలారా మీ భూములు భద్రమేనా**




**జగ్గయ్యపేట సెప్టెంబర్ 18 (వార్తప్రభ)** నియోజకవర్గం ముఖ్యంగా పట్టణంలో ప్లాట్లు కొని రిజిస్ట్రేషన్ చేయించుకొని మా ప్లాట్లు భద్రంగా ఉన్నాయని భ్రమ పడుతున్న ప్రజలారా మేల్కొనండి. ఖాళీ స్థలం కనిపిస్తే కబ్జాదారులు మీ ఫ్లాట్లను కబ్జా చేసే అవకాశం ఉంది. కొత్తగా అధికార పార్టీలో చేరిన నాయకులు కానీ నాయకులు కొంతమంది అధికార పార్టీకి సంబంధించిన కొంతమంది క్రింది స్థాయి నాయకులను కలుపుకొని ఖాళీ స్థలం కనిపిస్తే అది ప్రభుత్వ భూమా, రిజిస్ట్రేషన్ ప్లాటా, మున్సిపల్ పార్కు స్థలమా అనేవి తెలుసుకోకుండానే ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, గతంలో ఇక్కడ పనిచేసిన అవినీతి రెవెన్యూ అధికారితో గతంలో మంజూరు చేసినట్లుగా పాత తేదీలతో దొంగ పొజిషన్ సర్టిఫికెట్లు సృష్టించి ప్లాట్ లను కబ్జా చేస్తున్నారు. ఎవరైనా అడిగితే అధికార పార్టీలో బడా నేతల పేర్లు చెబుతూ అధికార పార్టీకి చెడ్డ పేరు తీసుకొస్తున్నారు. అధికార పార్టీకి సంబంధించిన నాయకులు కావడం చేత పలువురు అధికారులు వారిని ప్రసన్నం చేసుకోవడానికి సివిల్ వివాదాల్లో సైతం తల దూర్చి అసలైన యజమానులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే కబ్జాదారులకు భయపడి భూములు, ప్లాట్లు కొనుగోలు చేయకపోతే రియల్ ఎస్టేట్ రంగం కుదేలయ్యే అవకాశం ఉంది. చివరకు రిజిస్ట్రేషన్ కార్యాలయం కూడా మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు స్పందించి కబ్జాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రజలలో అబాసు పాలయ్యే అవకాశం ఉంది.

# జన సైనికుడికి అండగా నిలిచిన "జనసేన" గరికిపాటి శివశంకర్



**గన్నవరం, సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి** : గన్నవరం నియోజవర్గ ఉంగుటూరు మండలం, తేలప్రోలు గ్రామ శివారు కొత్తూరు గ్రామ నిస్వార్థ జన సైనికుడు గాదె కార్తీక్ అనారోగ్య సమస్యతో పెద్ద ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గన్నవరం నియోజవర్గం జనసేన నాయకులు %డ% ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గరికిపాటి శివశంకర్ జన సైనికుని పరామర్శించి, కొంత ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు బర్మా భువన్ భాస్కర్ , ఉంగుటూరు మండల ప్రధాన కార్యదర్శి చలమాల దుర్గాప్రసాద్, బాపులపాడు మండలం ప్రధాన కార్యదర్శి కటారి వెంకటకృష్ణ , కార్యదర్శి కందుకూరు శ్రీధర్, జనసేన నాయకులు సుంకర సాంబశివ రాయల్ , గేదల నాగరాజు , పిరాటి అనిల్ , తోట వెంకటేశ్వరరావు, రౌతు రామకృష్ణ , జొన్న గణేష్, మారిశెట్టి నరసింహారావు , మండే సురేష్ , చోడిశెట్టి కార్తీక్ , గజరావు సుధీర్ లు పాల్గొన్నారు.

# నేడు శ్యామ్ కు రోటరీ గోల్డ్ పురస్కారం



**కాకినాడ సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి** బేసిక్ ఎడ్యుకేషన్ మరియు లిట్రసి మాసోత్సవాల సందర్భంగా రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం, సెప్టెంబర్ 19 న సాయంత్రం 7 గంటల కు రోటరీ క్లబ్ లో శ్యామ్ ఇన్స్టిట్యూట్ అధినేత జి.శ్యామును రోటరీ గోల్డెన్ జూబ్లీ పురస్కారంతో ఘనంగా సత్కరించనున్నారు.ఈ సన్మాన సభకు క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ అధ్యక్షత వహిస్తారు.యువతీ యువకులకు ఆత్మస్థైర్యాన్ని నింపుతూ భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు అవసరమైన శిక్షణను ఇవ్వడంలో శ్యామ్ చూపించిన ప్రతిభ దేశవ్యాప్తంగా అనేక రికార్డులను నమోదు చేసుకున్న విషయం అందరికీ తెలిసిందే .ఇటీవల విడుదల చేసిన మెగా డీఎస్సీలో అద్భుత ఫలితాలను సాధించిన సంస్థ శ్యామ్ ఇనిస్టూట్ కొత్త చరిత్రను నమోదు చేసింది. సుమారు 4,500కు పైగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 75 శాతం పైగా అభ్యర్థులు పోలీసు విభాగంలో విజయం సాధించడం గొప్ప విషయం. అయితే రాష్ట్ర స్థాయి ర్యాంకులు కూడా శ్యామ్ ఇన్స్టిట్యూట్ సొంతం చేసుకోవడం అద్భుతం అని పలువురు ప్రశంసించారు.జిల్లా యంత్రాంగంతో పాటు రాష్ట్రస్థాయి అధికారులు సైతం ప్రత్యేకంగా శ్యామ్ ను అభినందించడం విద్యార్థులకు ఎంతో ఆనందాన్ని కలుగజేసింది. సామాజిక సేవలో భాగంగా కాకినాడ జిల్లా కలెక్టరుకు లక్ష రూపాయలు అందజేసి తన వంతు కర్తవ్యాన్ని శ్యామ్ నెరవేర్చుకున్నారు. రక్తదాన శిబిరాలు నిర్వహించడం,శిక్షణలో వస్తున్న ఆధునిక విద్యా విధానం అందుబాటులోకి తీసుకురావడం వాటిని విద్యార్థులకు అందజేసి శిక్షణలో మరింతగా రాణించేలాగా సహకరించడం శ్యామ్ లోని ప్రధాన లక్ష్యంగా మనం గమనించవచ్చు. ఉపాధి కల్పన ఉపాధ్యాయుడిగా విద్యార్థుల తల్లిదండ్రులచే ప్రత్యేక ప్రశంసలను పొందిన శ్యామ్ కు రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం జరుగుతుండడం పట్ల సభ్యులతో పాటు శ్యామ్ ఇన్స్టిట్యూట్ విద్యార్థిని విద్యార్థులు కూడా తమ ఆనందాన్ని హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# గజకర్ణ గోకర్ణ టక్కు టమార విద్యలకు ఇక కాలం చెల్లు

**తిరువూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి నల్లగట్ల స్వామి దాస్**



**తిరువూరు, సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి** రాష్ట్రంలో ఎన్నికలకు ముందు కూటమి పక్షాలు గజ కర్ణ గోకర్ణ టక్కు టమారా విద్యలతో ప్రజలను మసిపూసి మారేడు కాయ చేసి మభ్య పెట్టారని తిరువూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి నల్లగట్ల స్వామిదాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు సూపర్ సిక్స్ అంటూ భారీ ప్రచారం చేశారని ప్రతి ఆడపడుచుకు ప్రతి విద్యార్థినికి నీకు 15000 నీకు 15000 అంటూ ఊదర కొట్టారని ఆయన అన్నారు. చేగువేర ఆశయాలను ముందుకు తీసుకెళ్తానని ప్రచారం చేస్తూ కూటమి భాగస్వామిగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హామీలకు బాధ్యుడయ్యారన్నారు. ప్రశ్నిస్తానన్నారు ఎక్కడా ప్రశ్నించింది లేదన్నారు. 17 మెడికల్ కాలేజీలు వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చి ఐదు రన్ చేస్తున్న గ్లోబల్ ప్రచారం చేస్తూ ప్రారంభదశ ఫోటోలను మీడియాకు చూపిస్తూ పబ్బం గడుపుతున్నారన్నారు. ప్రజలు వాస్తవాలు తెలుసుకున్నారని రాబోయే గ్రామపంచాయతీ మండల ప్రజా పరిషత్ జిల్లా పరిషత్తులు మున్సిపాలిటీలు కార్పొరేషన్ తదితర ఎన్నికలు కూటమి ప్రభుత్వ పాలనకు రెఫరండమ్ గా నిలుస్తాయి అన్నారు . సంవత్సరానికి మూడు బండలు గ్యాస్ ఇస్తామని అన్నారు. ఇప్పటికీ ఒక బండ ఇచ్చారన్నారు. తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉంటే ఎంతమంది బడికి వెళితే అంతమందికి 15000 ఇస్తామని 13000 ఇచ్చారని ఇద్దరు పిల్లలు ఉన్న వారికి ఒక పాపకి 9,000 మాత్రమే ఇచ్చిన పరిస్థితులు ఉన్నాయన్నారు. రైతు భరోసా ఇప్పటికి ఇస్తానన్నది ఎంత ఇచ్చింది ఎంత చెప్పాలి అన్నారు. మోసపు మాటల వలన ప్రజలు మోసపోయారని పి ఫోర్ బంగారు కుటుంబాలంటూ ప్రచారమే తప్ప నియోజకవర్గంలో ఆచరణ ఎక్కడ ఉన్నది చెప్పాలన్నారు. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియామక పత్రం అందుకున్న తానంకి రాంబాబుకు మండల పార్టీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు జెడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర్ రెడ్డి రాష్ట్ర నాయకులు నరెడ్ల వీరారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి కుటుంబరావు జిల్లా నాయకులు పి లక్ష్మయ్య ప్రకాష్ చంద్రశేఖర్ చెన్నారెడ్డి చంద్రుపట్ల సర్పంచ్ బాలకొండయ్య, కలిశా, శీలం శ్రీను, ఎల్ పవన్ ఇన్చార్జి స్వామి దాస్ తో సంయుక్తంగా సుగంధ పరిమళాలు వెదజల్లే పూలదండలతో పట్టు శాలవాలతో ఘనంగా సన్మానించారు.

# బూడిద దోపిడి అరికట్టాలి

- బూడిద దోచుకుంటున్న స్థానిక ఎమ్మెల్యే
- మాజీ మంత్రి జోగి రమేష్
- జోగి రమేష్ నిరసన కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీసులు
- జోగి రమేష్, వైయస్సార్ నాయకుల అరెస్ట్





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 18:(వార్తా ప్రభ ప్రతినిధి):**డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ బూడిద చెరువు నుండి స్థానిక ఎమ్మెల్యే అతని అనుచరులు బూడిద దోపిడీ చేస్తున్నారంటూ మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి జోగి రమేష్ మండి పడ్డారు. బూడిద దోపిడీకి నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు అక్రమంగా నిలువ చేసిన బూడిద డంపును స్థానిక లారీ డ్రైవర్లకు పంచి పెడతానని సవాలు చేశారు. అక్కడికి వెళ్తున్న వెళ్తున్న జోగి రమేష్ ను ఇబ్రహీంపట్నం పోలీసులు అడ్డుకున్నారు. ఒక దశలో పోలీసులకు మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు వాగ్వివాదం జరిగింది. జోగి రమేష్ వైసిపి నాయకులు కార్యకర్తలతో ర్యాలీగా వెళుతుండగా పోలీసులు అడ్డుకొని, 144 సెక్షన్ అమలులో ఉన్నందువల్ల ర్యాలీకు అనుమతి లేదని అడ్డుకున్నారు. పోలీసులకు వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు తోపులాట మధ్య మాజీ మంత్రి జోగి రమేష్ ను, వైఎస్ఆర్సిపి నేతలను అరెస్టు చేసి భవానిపురం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా జోగి రమేష్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తన అనుచరులతోబూడిదను అక్రమంగా నిల్వచేసి దోచుకుంటున్నారని, అధికారులు అక్రమ నిలువలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. దీనిపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశానని అయినా కూడా ఎలాంటి చర్యలు లేకపోవడం దారుణం అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.బూడిద కాలుష్యంతో ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంత ప్రజలు పాలు వ్యాధులతో బాధ పడుతున్నారని, కనీస సమస్యలు తీర్చకుండా కేవలం బూడిద దోపిడి మీద ఎమ్మెల్యే దృష్టి సారించారని అన్నారు. శాంతియుతంగా తెలుపుతున్న ప్రజా ఉద్యమానికి పోలీసులు సహకరించాలని కోరారు.తనను అరెస్ట్ చేస్తే బూడిద సమస్య తీరదని,వెంటనే బూడిద డంప్ తొలగించి, బూడిద దోపిడీదారుల ను అరెస్టు చేయాలన్నారు. ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోకుండా ఉండాలంటే దోపిడీదారులను వెనకేసుకు రా వద్దని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# "స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ పోటీ "

**-ఆమ్ ఆద్మీ పార్టీ, రాష్ట్ర కన్వీనర్ శీర రమేష్ కుమార్ వెల్లడి.**



**గుంటూరు టౌన్ సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్రమంతా పోటీ చేస్తుందని స్థానిక బ్రాడి పేటలోని ఎస్. హెచ్ .ఓ. బిల్డింగ్ లోగల ఆమ్ ఆద్మీపార్టీ కార్యాలయంలోఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలోఆ పార్టీ రాష్ట్ర కన్వీనర్ శీర రమేష్ కుమార్ వెల్లడించారు.గతంలో మూడు సార్లు ఢిల్లీలోనూ, ప్రస్తుతం పంజాబ్ లో ప్రభుత్వాన్ని ఏర్పరచి, ఢిల్లీ అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగాను,మరో మూడు రాష్ట్రాలలో ఎమ్మెల్యేలను కలిగి ఉన్న గుర్తింపు పొందినజాతీయ పార్టీ అయిన ఆమ్ ఆద్మీ పార్టీప్రజల అవసరాలైన నాణ్యమైన విద్య,అందరికీ అందుబాటులోకి వైద్యం, 24 గంటల విద్యుత్, త్రాగు నీరు, పారిశుద్ధ్యం, మహిళా సంరక్షణలకు పార్టీ అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. అలాంటి ప్రజా ప్రయోజనకర ప్రాధాన్యతలు కలిగిన పార్టీని మన రాష్ట్రంలో కూడా అభివృద్ధి చేసి ,దాని ఫలాలు మన రాష్ట్ర ప్రజలకు కూడా అందేలా చేసేందుకు, పార్టీని రాష్ట్రంలో బలోపేతం చేయడం కోసం రాష్ట్రమంతా పర్యటిస్తున్నామన్నారు. నిస్వార్థంగా రాజకీయా లలోకి వచ్చి ,ప్రజాసేవ చేయాలనుకునే వారికి, ఓటర్లను ప్రలోభాలతో కాకుండా, ప్రజాసేవ ద్వారా ప్రజాప్రతినిధులు కావాలనుకునేవారకి ఆమ్ ఆద్మీ పార్టీ ఆహ్వానం పలుకు తు%శీ%దన్నారు. స్థానిక సంస్థలలో పోటీ చేయాలనుకునేవారు ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయాలలో (మొబైల్ నెంబర్ 9493595789) సంప్రదించవచ్చునన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని మునిసిపల్ కార్పొరేషన్లలోనూ, మునిసిపాలిటీలలోనూ, జెడ్పిటిసి ,ఎంపిటిసీ లోను అభ్యర్థులను పోటీకి నిలబెడు తున్నామన్నారు. మారుతున్న ప్రజల ఆలోచనా ధోరణికి, క్రొత్త తరం వారు కోరుకునే ప్రత్యామ్నాయ రాజకీయాలకు ఆమ్ ఆద్మీ పార్టీ మాత్రమే సమాధానం అవుతుందని రమేష్ కుమార్ అన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో ప్రత్యక్షంగా టీడీపీ , జనసేనలు, పరోక్షంగా వైస్సార్సీపీ, బీజేపీ తో కలిసి ఉన్నాయని మొన్నటి ఉపరాష్ట్రపతి ఎన్నికలు నిరూపించా అన్నారు. ఇలాంటి సమయంలో ప్రజాస్వామ్య విలువలు కాపాడుతూ, కుల మత బేధాలు లేకుండా సమాజాన్ని సర్వసమానంగా చూస్తూ రాష్ట్ర సంపదలను క్యాపిటలిస్టుల బారి నుండి కాపాడగలిగే పార్టీ ,ఆమ్ ఆద్మీపార్టీ మాత్రమే అని ప్రజలు గుర్తించాలన్నారు. రాష్ట్రంలో ఆమ్ ఆద్మీ పార్టీని బలపరచి మెరుగైన పాలన , అవినీతిరహిత సమాజ నిర్మాణం కు ప్రజలందరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ టి. సేవకుమార్, తాడికొండ నియోజకవర్గం కన్వీనర్, రాచపూడి వెంకట నరసింహారావు పాల్గొన్నారు.

# పాతపాడులో స్వస్థ నారీ స్వసక్త పరివార్ అభియాన్




**చేజర్ల సెప్టెంబరు 18 (వార్తాప్రభ)** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చేజర్ల పరిధిలోని పాతపాడు గ్రామంలో స్వస్థ నారీ స్వసక్త పరివార్ అభియాన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు .మెరుగైన వైద్య సేవలు అందించడమే మా లక్ష్యం అనే విధంగా స్థానిక వైద్య అధికారి డా.టి. అంశుధర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు పిల్లలు శ్రేయస్సు కోసం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభిం చారన్నారు. మహిళలు పలు వ్యాధులకు సంబంధించిన స్క్రీనింగ్ చేసుకోవచ్చున్నారు. మహిళలు ఆరోగ్య సంరక్షణను మెరుగుపర్చడం మరింత మెరుగైన వైద్య సేవలు అందించి వారి కుటుంబాలను బలోపేతం చేయడమే ఈ ప్రోగ్రామ్ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. అదేవిధంగా మహిళలు ఆరోగ్య కేంద్రాల్లో సేవలు పొందవచ్చు న్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి.హెచ్.యన్. జి. నవమణి హెచ్.వి.యశోద మరియు ఎంఎల్ హెచ్ పి లు మరియు ఎంపిఎచ్ఎ ఆశాలు అలాగే 104 సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీస్త్రీలు కిషోరీ బాలికలు ఆ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నందమూరు లో సామూహిక ఎలుకల నివారణ

**పెడన సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి** నందమూరు గ్రామంలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో భాగంగా రైతులకు 100% రాయితీతో బ్రోమోడైలాన్ మందు ఇవ్వడం జరిగినది. ఈ



కార్యక్రమానికి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మనోహర్ రావు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ డిఆర్సిటీం జ్యోతి రమణి వ్యవసాయ సహాయ సంచాలకులు డిఆర్సి శ్రీనివాసరావు వ్యవసాయ అధికారి డి ఆర్ సి పద్మజ పెడన మండల వ్యవసాయ అధికారి ఎస్ జెన్నీ, వ్యవసాయ సహాయకులు కీర్తి, సుభాష్ మరియు నందమూరు గ్రామ రైతులు పాల్గొన్నారు. ఎలుకలు ఎక్కువగా నష్టం చిరు పొట్ట దశలో కలుగజేస్తాయని మరియు ఈ దశలో ఎలుకల ముందు రైతులు తప్పనిసరిగా సామూహికంగా పెట్టుకోవాలని డిడిఏ మనోహర్ రైతులకు వివరించారు. నూకలు 96 పాళ్ళు నూనె రెండు పాళ్లు మరియు బ్రోమో డైలాన్ మందు రెండు పాళ్లు కలుపుకొని పొట్లాలు కింద ఏలుకుల బొరియలు దగ్గర పెట్టుకోవాలని డిడిఏ %సతీష% జ్యోతి రమణి గారు తెలిపారు. ఈ మందుని గ్లౌసెస్ వేసుకుని కలుపుకోవాలని చెప్పారు. ఈ మందు తిన్నాక ఎలుక రెండు మూడు రోజుల్లో తప్పనిసరిగా చనిపోతుందని చెప్పారు. ఈ మందు వాడకం ద్వారా ఎక్కువ శాతం ఎలుకలను నిర్మూలించుకోగలమని వ్యవసాయ సహాయ సంచాలకులు డిఆర్సి శ్రీనివాసరావు గారు తెలిపారు. ఈ బ్రోమోడైలాన్ మందు 100% రాయితీతో ప్రతి రైతు సేవా కేంద్రాలలో రైతులకు ఇస్తామని మండల వ్యవసాయ అధికారి ఎస్ జెన్నీ తెలిపారు.

## దేవి నవరాత్రుల ఉత్సవాల పోస్టరును ఆవిష్కరించిన ముద్రగడ గిరి



**రౌతులపూడి సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి** కిర్లంపూడి లో మాజీ మంత్రి వైసీపీ పీఏసీ సభ్యులు ముద్రగడ పద్మనాభం నివాసంలో రౌతులపూడిలో శ్రీ శ్రీనివాస వర్తక సంఘందుర్గాదేవి కమిటీ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా అమ్మవారి ఉత్సవాల పోస్టర్ ను వైసీపీ కో-ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ఆవిష్కరించారు.ముద్రగడ గిరిబాబును వర్తక సంఘం సభ్యులు దుర్గాదేవి కమిటీ సభ్యులు అమ్మవారి ఉత్సవ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆహ్వానించారు.ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ దసరా ఉత్సవాల సందర్భంగా అమ్మవారి ఉత్సవాలను శ్రీ శ్రీనివాస వర్తక సంఘం,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు సహకారంతో ఘనంగా నిర్వహించాలని అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలన్నారు.వాసిరెడ్డి భాస్కర్ బాబు, కేదారిశెట్టి ఏసు, కొరుప్రోలు అప్పలనాయుడు, ఎడ్ల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## దిగువ శివాడలో ముద్రగడ పర్యటన



**రౌతులపూడి సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి** రౌతులపూడి మండలం దిగువ శివాడ గ్రామంలో వైసీపీ కో-ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పర్యటించి కార్యకర్తలను నాయకులను కలిశారు.గ్రామానికి పర్యటనకు విచ్చేసిన ముద్రగడ గిరిబాబుకు నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘనస్వాగతం పలికారు. గ్రామంలో కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు.గ్రామంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి గిరిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గిరిబాబు గ్రామంలో గ్రామ కమిటీ అనుబంధ విభాగాల నాయకులతో గిరిబాబు సమావేశాన్ని నిర్వహించారు.సమావేశంలో నూతనంగా నియమితులైన అనుబంధ విభాగాల నాయకులను గిరిబాబు అభినందించారు. నూతనంగా నియమితులైన అనుబంధ విభాగాల నాయకులను ఉద్దేశించి గిరిబాబు మాట్లాడుతూ గ్రామాల్లో నూతనంగా నియమితులైన పార్టీ నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళలు సాదరంగా ఆహ్వానించి హారతి ఇచ్చారు. వాసిరెడ్డి జమీలు, కోరుప్రోలు దేవుడు పంచాద అశోక్ ఆయా గ్రామ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో మోడీ జన్మదిన వేడుకలు



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 18: (వార్తా ప్రభ ప్రతినిధి)**దేశ ప్రధాన మంత్రి నరేంద్రదామోదర్ దాస్ మోడీ జన్మదిన భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం రూరల్ మండలం అధ్యక్షురాలు పయ్యావుల జయలక్ష్మి రాము ఆధ్వర్యంలో బుధ వారం ఘనంగా నిర్వహించారు.కాచవరం గ్రామంలో అమ్మానాన్న వృద్ధాశ్రమంలో వృద్ధులు సమక్షంలో సేవా పక్వాడ్ త్రిసభ్య కమిటీ పయ్యావుల రాము సూదుల భాగ్యలక్ష్మి తుమ్మపూడి కల్పన ఇబ్రహీంపట్నం రూరల్ మండలం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు సూదుల చిట్టిబాబు కొరివి శ్రీనివాసు రావు చిట్యాల హరీష్ , యువమోర్చా అధ్యక్షులు పయ్యావుల సిద్ధార్థ మరియు అమ్మ నాన్న ఆశ్రమం వృద్ధులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం ఎంపీడీవోగా శకుంతల బాధ్యతలు స్వీకారం



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 18 : (వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం ఎంపీడీవోగా డి.శకుంతల బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గన్నవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న శకుంతల ఎంపీడీవోగా పదోన్నతి పొంది బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ ఎంపీడీవోగా పనిచేస్తున్న సునీత శర్మ డివిజనల్ డెవలప్ మెంట్ ఆఫీసర్ (డీఎల్ డీవో)గా పదోన్నతి పొంది గుడివాడ బదిలీపై వెళ్లారు. సునీత శర్మ మంగళవారం రిలీవ్ కాగా నూతన ఎంపీడీవోగా బుధ వారం బాధ్యతలు స్వీకరించిన శకుంతలకు కార్యాలయ సిబ్బంది శు భాకాంక్షలు తెలిపారు.

# సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం

**ముఖ్య అతిథిగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి**



**నిజాంపేట్ సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ సింహపురి కాలనీలో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి. శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఇందుకుగాను కాలనీ వాసులు ఆయనను శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ కార్పొరేటర్ చిట్ల దివాకర్, ఎన్. ఎమ్, సి జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, వీరబాబు, ఆది రెడ్డి, నారాయణరెడ్డి, వాసు, ఆంజనేయ వర్మ, శ్రీనివాస్, రఫాత్, ప్రశాంత్ రెడ్డి, సందీప్, మహేష్, కాలనీ అధ్యక్షులు నర్సింహా రెడ్డి, బాల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాసరావు, రామ్‌కుమార్, సత్యనారాయణ రావు, శ్రీనివాస్, అఖిల్, మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# డీజేఎఫ్ జాయింట్ సెక్రెటరీగా నాగండ్ల!!

**ఏకగ్రీవ ఎన్నిక పట్ల వ్యక్తం అవుతున్న అభినందనలు**
**జర్నలిస్టుల సమస్యలపై ప్రజాక్షేత్రంలో పోరాడుతా**
**ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తూ పరిష్కరింపచేస్తా**
**ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం పదిలక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలి**
**డీజేఎఫ్ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ రవికుమార్ నాగండ్ల**





**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)**డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డీజేఎఫ్) జాయింట్ సెక్రెటరీగా డాక్టర్ రవికుమార్ నాగండ్ల ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల అభినందనలు వ్యక్తం అవుతున్నాయి. ఈ మేరకు గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎన్నిక అనంతరం ఆ ఫెడరేషన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి ఘనంగా సత్కరించారు. సత్కారం అందుకున్న రవికుమార్ మీడియాతో మాట్లాడుతూ...... జర్నలిస్టుల సమస్యలపై ప్రజాక్షేత్రంలో పోరాడుతాను అని అన్నారు. ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తూ పరిష్కరింపచేస్తా అని తెలిపారు. ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం పదిలక్షల ఇన్సూరెన్స్(ప్రమాద బీమా) ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. ఎలాంటి షరతులు లేకుండా ఉచిత బస్ పాస్, 75% రిజర్వేషన్ తో దేశమంతా తిరిగే విధంగా ట్రైన్ పాస్ ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ప్రతి జర్నలిస్టుకి అవసరం మేర ఇంటి నిర్మాణం కొరకు 100% సబ్సిడీతో 5 లక్షల రుణాలు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుతో పాటు తన కుటుంబానికి సైతం కార్పొరేట్ ఆసుపత్రుల్లో సైతం ఉచితంగా వైద్యం అందించే హెల్త్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. త్వరలోనే డిజెఎఫ్ డిమాండ్లన్నింటినీ జిల్లా మంత్రులకు, ఎమ్మెల్యేలకు మెమోరాండంగా సమర్పిస్తామని అన్నారు.

# డీఎస్పీ కృష్ణ కిషోర్ పై తెలంగాణా మానవ హక్కుల కమిషన్ లో పిర్యాదు

**డీఎస్పీ నుండి మాకు మా కుటుంబాలకు ప్రాణహాని ఉందని విద్యార్థి నాయకలు ఆందోళన వ్యక్తం చేశారు**



**తొర్రూర్ సెప్టెంబర్ 18 (వార్తా ప్రభ)**మహబూబాబాద్ జిల్లా లో 15 సంవత్సరాలుగా దళిత విద్యార్థి సంఘల నాయకులుగా పనిచేసిన మాపై కావాలని తొర్రూర్ డిఎస్ పి అక్రమ కేసులు నమోదు చేశారని పంతం విజయేందర్, వెలిశాల శ్యామ్ లు ఆవేదన వ్యక్తం చేశారు. మాపై అక్రమంగా కేసులు పెపెట్టడమే కాకా పోలీస్ స్టేషన్లో మాదిగ మాల లంజా కొడుకుల్లారా మీకెందుకురా ఉద్యమాలు అని బూటు కాలుతో తన్ని ఘోరంగా తిడుతూ కొట్టుతూ మా జాతిని అవమానించిన తొర్రూర్ డిఎస్పి కృష్ణ కిషోర్ పై చర్య తీసుకోవాలని మానవ హక్కుల కమిషన్ ను కలిసి డిఎస్పి పై ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు. దళిత జాతిని దళితులను అవమానించిన డీఎస్పీ కృష్ణ కిషోర్ తీరుపై దళిత సంఘాలు స్పందించాలని కోరారు. డిఎస్పి పైచర్యలు తీసుకొనే వరకు న్యాయపోరాటం చేస్తామని వారు తెలిపారు. అదేవిధంగా తొర్రూర్ డిఎస్పి కృష్ణ కిషోర్ తీరుమూలంగా మాకు మాకుటుంబాలకు ప్రాణహాని ఉందని వారు పేర్కొన్నారు. కావున ఈ అంశంపై తెలంగాణ రాష్ట్ర డిజిపి స్పందించాలని కోరారు.

# ముందస్తు చర్యల వల్లే ముంపు ప్రాంతంలో ఎటువంటి ప్రమాద సంఘటనలు జరగలేదు.

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**







**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 18 (వార్తాప్రభ):**భారీ వర్షాలపై అధికారులను అప్రమత్తం చేసి ముంపు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవడం వల్లే శేరిలింగంపల్లి డివిజన్ లో ఎటువంటి ప్రమాదపు సంఘటనలు.. ముంపు జరగలేదని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు. నిన్న కురిసిన వర్షానికి జలమయమైన ముంపు ప్రాంతాల్లో అధికారులతో కలిసి పరిశీలించి యుద్ధప్రాతిపదికన చేపట్టవలసిన పనులపై సమీక్షించారు .హైడ్రా,జిహెచ్ఎంసీ ,జలమండలి, ఎన్డిఆర్ఎఫ్ సిబ్బందితో ప్రధాన రహదారులపై నిలిచిన వరదపు నీటిని నాలాలోకి వెళ్లేలా చర్యలు చేపట్టారు. హుడా ట్రేడ్ సెంటర్ లో పలు అపార్ట్మెంట్ సెల్లార్ లన్ని వరదపు నీటితో మునిగిపోవడంతో తక్షణమే సంబంధిత అధికారులను పిలిపించి నీటిని తొలగించే చర్యలు చేపట్టిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఐదు దశాబ్దాలుగా రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నిత్యం వరద నీరు నిలిచిపోతుండగా ఎమ్మెల్యే అరికపూడి గాంధీ సహకారంతో సమస్యను పరిష్కరించి నిన్న కురిసిన అతి భారీ వర్షానికి ఎప్పటికప్పుడు పర్యవేక్షించి నీటి ప్రవాహం లేకుండా వాహనాదారులకు,పాదచెరులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ముంపు ప్రాంతాలకు వరద నీరు ప్రవాహం వల్ల ఎటువంటి హాని జరగకుండా తగు ప్రణాళికలు చేపట్టినట్టు తెలిపారు.

# ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవే పరమావధి!!

● ప్రజల శ్రేయస్సుకై ఉచితంగా మెడికల్ క్యాంపులు ● ప్రతి ఒక్కరి కళ్ళల్లో ఆనందం చూసే విధంగా ప్రజా పాలన ● రామగుండం నియోజకవర్గంకు పునర్వైభవం తెస్తాం ● రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)** ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవే పరమావధి అని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు గురువారం నియోజకవర్గం పరిధిలోని బసంత్ నగర్ గ్రామంలో మక్కాన్ సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు ప్రారంభ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై తన స్వహస్తాలతో గ్రీన్ రిబ్బన్ కటింగ్ చేసి క్యాంప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ...... ప్రజల శ్రేయస్సుకై నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో, ప్రాంతాలలో ఉచితంగా మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నామని ఆనందం వ్యక్తం చేశారు. తనని నమ్మి ఓటు వేసి గెలిపించిన ప్రజల కోసం ప్రజల శ్రేయస్సు కోసం వారి నమ్మకం నిలబెట్టడం కోసం రామగుండంకు పునర్వైభవం తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరి కళ్ళల్లో ఆనందం చూసే విధంగా ప్రజా పాలన సాగించడం తన బాధ్యత అని తెలిపారు.

# జర్నలిస్ట్ "సంతోష్ రాజ్" పుట్టినరోజున సమాజ కార్యం!!

● ప్రత్యేక పూజలు, అన్నదానం, మొక్కలు నాటిన మిత్రులు ● మీడియా ఫైర్ బ్రాండ్ "గడ్డం" కలం సేవలు విశిష్టం ● డీజేఎఫ్ జిల్లా జాయింట్ సెక్రెటరీ డాక్టర్ రవికుమార్ నాగండ్ల







**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)** మీడియా ఫైర్ బ్రాండ్ "గడ్డం" కలం సేవలు విశిష్టం అని డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డీజేఎఫ్) జిల్లా జాయింట్ సెక్రెటరీ డాక్టర్ రవికుమార్ నాగండ్ల అన్నారు. ఈ మేరకు గురువారం జర్నలిస్ట్ గడ్డం సంతోష్ రాజ్ గౌడ్ జన్మదినం సందర్భంగా తన మిత్ర బృందం వివిధ సమాజ కార్యక్రమాలను చేపట్టారు. నిరుపేదలకు అన్నదానం చేశారు. కోదండ రామాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ఖాళీ ప్రదేశాలలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికే యులు మాట్లా డు తూ..... సమాజంలో జరుగు తున్న మంచి చెడును ప్రజలకు తెలియజేస్తూ, ప్రజల సమస్య లను సంబంధిత అధికార యంత్రాంగానికి చేరవేస్తూ, మోసపూరిత అంశాలలో ప్రజలను చైతన్య పరుస్తూ తన ధైన శైలిలో వార్తా కథనాలు అందిస్తున్న వార్తాప్రభ దినపత్రిక పెద్దపల్లి జిల్లా స్టాఫర్ సంతోష్ రాజ్ కలం సేవలు అమోఘమని ప్రశంసించారు. ఈ వేడుకలలో పాత్రికేయులు పూసాల రవికుమార్, తుడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# "మక్కాన్ సింగ్ సేవా సమితి" అందరికి ఆపన్న "హస్తం"!!

● చేయూత అందించి సమస్యలు పరిష్కరించడమే ప్రధాన లక్ష్యం ● కష్టసుఖాల్లో తోడుండే విధంగా కార్యక్రమాలు ● ప్రజా ఆరోగ్యం కోసమే ఉచిత మెడికల్ క్యాంపులు ● మక్కాన్ సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: సెప్టెంబర్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)** "మక్కాన్ సింగ్ సేవా సమితి" అందరికి ఆపన్న "హస్తం" అందిస్తుంది అని ఆ సేవా సంస్థ అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ అన్నారు. ఈ మేరకు ఆ సంస్థ పేరు పైన గురువారం వసంత నగర్ వర్కర్స్ క్లబ్ నందు ఉచిత మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. మెడి కవర్, మమత హాస్పిటల్ సౌజన్యంతో క్యాంపు ఏర్పాటు చేసినట్లు మనాలి తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ మాట్లాడుతూ...... ఇబ్బందులలో ఉన్న నియోజకవర్గ ప్రజలందరికీ చేయూత అందించి సమస్యలు పరిష్కరించడమే సేవా సమితి ప్రధాన లక్ష్యం అని తెలిపారు. కష్టసుఖాల్లో తోడుండే విధంగా నిత్యం మందులాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు. మెడికల్ క్యాంపులో వివిధ రకాల టెస్టులు, ఉచితంగా మందులు అందించామని అన్నారు. ప్రజల కోసం పరితపించే ప్రజానాయకుడు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రజా పాలన అందించడం కోసం అహర్నిశలు పాటు పడుతున్నాడని ఆనందభాష్పాల కన్నీటి పర్యంతం అయ్యారు. మెడికల్ క్యాంప్ ఏర్పాటుకై తమ వంతుగా డాక్టర్లు అనిల్ కుమార్, మోహన్ రావు, రాజశేఖర్ రెడ్డి, లక్ష్మీ వాణి, నర్సులు, మెడికల్ స్టాఫ్ సహాయ సహకారాలు అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. సుమారు ఒక వెయ్యి మందికి పైగా ప్రజలు ఉచిత మెడికల్ క్యాంపు వినియోగించుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు మనాలి ఠాకూర్.

వార్తా ప్రభ
హైదరాబాద్

# స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి అయోధ్య నగర్ గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్ లో స్వచ్ఛ భారత్ అభియాన్ నియోజకవర్గ కో-కన్వీనర్ వేముల రమేష్, 132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమానికి బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమం నార్లకాంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, అంజయ్య,వీరేశం,సతీష్ గౌడ్,పాపయ్య దొర,శ్రవణ్ బోస్,సోనీ,వెంకట్,క్రాంతి,శ్రీకాంత్, మహేష్,శ్రవణ్,శివ,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ నగర్ ఫేస్ టు ఫేస్ త్రీ లో పర్యటించిన బిజెపి నేత "చెరుకుపల్లి"



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 18 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి శ్రీనివాస్ నగర్ పేస్-2, పేస్-3 లో బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వర్షపు నీళు ఇళ్లల్లోకి చేరాయని గురువారం కాలనీ వాసులు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డికి తెలియజేయడంతో కాలనీ వాసులతో కలిసి కాలనీ లో పర్యటించి సమస్యల యొక్క వివరాలను కాలనీ వాసులను అడిగి తెలుసుకొని వెంటనే తగిన సహాయక చర్యలు తీసుకోని పరిసర ప్రాంతాలను శుభ్రం చేయాలనీ సంబంధిత జిహెచ్ఎంసి అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో మల్లేశ్వర్ రావు,నరేందర్ రెడ్డి,నార్లకంటి ప్రతాప్, కొమరయ్య, రవీందర్, సురేందర్,అశోక్ ,పద్మనాభం ,వీరయ్య, యశోద,శ్రవణ్ బోస్,మహేష్,శ్రవణ్,శివ,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవను తన జీవిత లక్ష్యంగా మలచుకున్న మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి

**గడ్డం రంజిత్ రెడ్డికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిర్యాల రాఘువ రావు, మిరియాల ప్రీతం**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 18 (వార్తాప్రభ):**చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు,మిర్యాల ప్రీతం కలిసి వారి నివాసంలో జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి కి శాలువాతో సత్కరించి,పుష్పగుచ్ఛం అందచేసి,కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మిర్యాల ప్రీతం మాట్లాడుతూ రంజిత్ రెడ్డి ఎల్లప్పుడూ ప్రజలకు అండగా నిలుస్తూ,ప్రజా సేవను తన జీవిత లక్ష్యంగా మలిచుకున్నారు. ఆయన అందించిన అభివృద్ధి కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు ప్రజల్లో విశేష గుర్తింపు పొందాయి. ఇంతటి మంచి హృదయంతో ముందుకు సాగే నాయకుడు మరింత శ్రేయస్సు సాధించాలని కోరుకుంటున్నాం" అన్నారు. అలాగే ఆయనకు దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం,సంతోషం కలగాలని,ఆయన నాయకత్వంలో ప్రజా సంక్షేమం మరింత విస్తరించాలని స్థానికులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు,ప్రసాద్,త్రినాథ్, సుబ్రహ్మణ్యం ,టిల్లు,బబ్లు,చింటూ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 18 (వార్తాప్రభ):**చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినం సం దర్భంగా కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,నార్నె శ్రీనివాసరావు,ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,గణేష్ ముదిరాజ్,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,జనార్దన్ రెడ్డి,అక్బర్ ఖాన్ తో కలిసి శాలువతో సత్కరించి పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఎడిటోరియల్

## లోకేష్ కి బాబు గురువు...జగన్ కి ఎవరు ?

భారతీయ ధర్మంలో గురువుకు ఎంతో ఉన్నత స్థానం ఉంది. గురువుని బ్రహ్మ విష్ణు మహేశ్వరులతో పోల్చారు. తల్లిదండ్రులతో పాటుగా సమాన స్థానం ఇచ్చారు అయితే తొలి గురువు బిడ్డకు తల్లిగా ఉంటుంది. ఇక తండ్రి తాను ఎదుగుతూ తనలా ఎదగమని బిడ్డకు చెప్పకనే చెబుతాడు. అలా తండ్రి రూపంలో ఇంట్లోనే ఎవరికైనా గురువు ఉంటారు. ఇక తండ్రి అప్పటికే ఉన్న ప్రొఫెషన్ నే కుమారుడు ఎంచుకున్నట్లు అయితే తండ్రి అసలైన గురు స్థానంలోకి వస్తాడు. అలా తన తండ్రి రాజకీయ రంగాన్ని ఎంచుకున్న లోకేష్ కి తన తండ్రే గురువుగా నిలిచారు. ఇదే విషయాన్ని ఆయన గురుపూజోత్సవం సందర్భంగా చెప్పారు.తనకు అన్నీ నాన్నే అని వినమ్రంగా లోకేష్ చెప్పుకొచ్చారు. తన తండ్రి బాటలోనే తాను సాగుతున్నాను అన్నారు. తనకు అన్ని విధాలుగా చంద్రబాబు గురుత్వం ఉపకరించింది అని కూడా చెప్పారు. తనకు తండ్రి మాత్రమే కాకుండా ఒక గురువుగా నిలిచి బాబు ప్రోత్సహించారు అని లోకేష్ అన్నారు. అది నిజమే కూడా. బాబుని బయట నుంచి చూసే ఎంతో మంది ఆయన శిష్యులుగా చేరి ఉన్నత పీఠాలను అధిరోహించారు. అలాంటిది ఇంట్లోనే బాబు లాంటి వారిని ఉంచుకున్న లోకేష్ కి తండ్రి కంటే గొప్ప గురువు ఎక్కడ ఉంటారు అన్నది కదా ఆలోచించేది.చంద్రబాబు తన వారసుడిగా లోకేష్ ని తేవాలనుకున్నారా లేక లోకేష్ ఆసక్తిని గమనించి ప్రోత్సహించారా అన్నది తెలియదు కానీ రాజకీయాల్లో మాత్రం బాబు చేయి పట్టి మరీ లోకేష్ నడిపించారు అన్నది గత దశాబ్ద కాలంగా అంతా చూసిన విషయం. ఎప్పటికి ఏది అవసరమో అది అందిస్తూ సమయానుకూలంగా పదవులు ఇచ్చి నిలబెడుతూ చంద్రబాబు లోకేష్ కి ఒక రాజకీయ రహదానిని ఏర్పాటు చేశారు అని అంతా విశ్లేషిస్తారు. అయితే ఒక తండ్రిగా గురు స్థానంలో నిలిచి బాబు ఎంత చేసినా ఏమి చెప్పినా వాటిని పూర్తిగా గ్రహించి తన భవిష్యత్తుకి రాచబాట వేసుకోవడం అన్నది లోకేష్ సమర్ధతకు నిదర్శనం అని అంటారు. అలా బాబుకు తగిన శిష్యుడిగా లోకేష్ మారారు అని అంటున్నారు.ఇక్కడ సహజంగానే జగన్ ప్రస్తావనను కూడా అంతా తెస్తారు. ఎందుకంటే తెలుగు నాట రాజకీయాల్లో వైఎస్సార్ నారా కుటుంబాలు రెండూ అత్యంత ఫ్యామస్ కాబట్టి. వైఎస్సార్ రాజకీయ వారసుడిగానే జగన్ కూడా రాజకీయ అరంగేట్రం చేశారు అన్నది నిజం. 2009 ఎన్నికల్లో తన తండ్రి సీఎం గా ఉండగానే కడప లోక్ సభ సీటు నుంచి జగన్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి గెలిచారు. అలా తండ్రి చలవతో ఆయన విలువతో జగన్ ఈ పదవిని అందుకున్నారు. అయితే రాజకీయంగా వైఎస్సార్ గురు స్థానంలో నిలిచి ఏ మేరకు బోధించారో తెలియదు కానీ జగన్ తొలిసారి ఎంపీగా మూడు నెలలు కూడా పూర్తి చేసుకోకుండానే వైఎస్సార్ దివంగతులయ్యారు. దాంతో జగన్ అన్నీ సొంతంగానే నేర్చుకోవాల్సి వచ్చింది అని అంటారు.జగన్ మీద వైఎస్సార్ ప్రభావం ఎంత ఉంది అంటే ఆయన పేదలకు సీఎం గా అందించిన సంక్షేమ పథకాలలో అది కనిపిస్తుంది. ఆయన పాలనలో చాలా నిర్ణయాలు వైఎస్సార్ ప్రభావంతో తీసుకున్నవే అని చెప్పాల్సి ఉంటుంది. అలా గురువుగా వైఎస్సార్ మార్గ నిర్దేశం చేశారు అని భావించాల్సి ఉంటుంది. అదే సమయంలో రాజకీయ వ్యూహాలు కానీ రాజకీయ వ్యక్తిత్వం విషయంలో కానీ జగన్ తన సొంత పంథానే అనుసరించారు అని కూడా విశ్లేషిస్తారు. వైఎస్సార్ లో పట్టు విడుపు రెండూ ఉంటాయని అంటారు. జగన్ అయితే పట్టుదలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని అంటారు. ఇక రాజకీయ వ్యూహాల్లో వైఎస్సార్ అందె వేసిన చేయిగా ఉంటారు. ఆయన అందరితో కలసి ఆలోచించి తాను అనుకున్న నిర్ణయం తీసుకుంటారు. జగన్ అయితే చాలా మటుకు సొంత నిర్ణయాలే తీసుకుంటారు అని ప్రచారంలో ఉన్న మాట. మొత్తం మీద చూస్తే జగన్ తనను తాను రాజకీయంగా తీర్చిదిద్దుకున్నట్లుగా కనిపిస్తారు. అందుకే జగన్ విధానం భిన్నంగా ఉంటుంది అంటారు.

### గొల్లపూడి ఎగ్జిబిషన్ కి భూమి పూజలు, పనులు కార్యక్రమంలో పాల్గొన్న ఎన్డీయే కూటమి నేతలు

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గొల్లపూడి సోసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్ లో భాగంగా గొల్లపూడి లో ఏర్పాటు చేయనున్న ఎగ్జిబిషన్ కి భూమి పూజ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నేతలు పాల్గొని ఎలాంటి విఘ్నాలు లేకుండా జయప్రదం కావాలని ప్రార్థించారు. దాదాపు పన్నెండు సంవత్సరాల తర్వాత విజయవాడలో ఎంపీ కేశినేని శివనాథ్ చొరవతో ఎగ్జిబిషన్ మొదలు కానుండటం ఎంతో ఆనందంగా వుందని నేతలు అభిప్రాయపడ్డారు. అమ్మవారి ఆశీస్సులతో విజయవాడ ఉత్సవ్ విజయవంతంగా జరుగుతుందన్నారు.

## అమ్మ ప్రేమప్రబోధం



వయసులోన పెద్దలకు
నడవలేని వృద్ధులకు
సేవ కాస్త చేయాలి
పుణ్యం కట్టుకోవాలి
అమ్మలాంటి మహిళలను
నాన్నలాంటి గురువులను
తప్పక గౌరవించాలి
సంస్కారం చాటాలి
సరిహద్దు సైనికులను
మహిలో మహనీయులను
స్ఫూర్తిగా తీసుకోవాలి
స్వాతంత్ర్య సమర యోధులను
కన్న తల్లిదండ్రులను
అక్కచెల్లమ్మలను
ఇలను అన్నదమ్ములను
ఘన ప్రేమతో చూడాలి
బంధాలు కాపాడాలి
సమైక్యతను తెలపాలి
వసుదైక కుటుంబమై
ఆదర్శం చూపాలి

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు, 9966414580

# ప్రతి పర్వదినం మతసామరస్యానికి ప్రతీక

**- ఐక్యతా భావంతో దసరా ఉత్సవాలను విజయవంతం చేద్దాం**
**- శాంతి, సౌభ్రాతృత్వంతో జిల్లాను ఆదర్శవంతంగా నిలబెడదాం**
**- శాంతి కమిటీ (పీస్ కమిటీ) సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖరబాబు**





**విజయవాడ,సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి** పర్వదినాలు మతసామరస్యానికి ప్రతీకలని.. ఐక్యత, సోదరభావంతో దసరా ఉత్సవాలను విజయవంతం చేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు అన్నారు. గురువారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన శాంతి కమిటీ (పీస్ కమిటీ) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా శాంతి, సౌభ్రాతృత్వంతో ప్రతి పండగనూ జరుపుకుంటున్నామని.. ఇదే స్ఫూర్తితో దసరా ఉత్సవాల విజయవంతానికి చేయీచేయీ కలుపుదామని, జిల్లాను ఆదర్శవంతంగా నిలబెడదామని పేర్కొన్నారు. సోదరభావం, ఐక్యత సుస్థిర ప్రగతికి సోపానాలని.. ఈసారి దసరా ఉత్సవాలకు 15 లక్షల మందికి పైగా భక్తులు వివిధ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చేందుకు అవకాశముందని.. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పటిష్ట ప్రణాళికతో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ భక్తులకు విజయవాడ పర్యటన మధురానుభూతులను మిగిల్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శాంతి కమిటీ స్ఫూర్తికి అనుగుణంగా ముందడుగు వేద్దామన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వదంతులు వ్యాప్తిచేసే వారిపై పటిష్ట నిఘా ఉంటుందని.. ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిభావంతో ప్రతి పండగనూ, ఉత్సవాలను జరుపుకుంటామని.. ఇలాంటి వాతావరణానికి ఇబ్బంది కలిగించాలని ప్రయత్నించే వారిపై డేగ కన్ను ఉంటుందని పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల భద్రత, పార్కింగ్ సదుపాయాలు, సీసీటీవీలు, డ్రోన్లతో నిఘా.. ఇలా ప్రతివిషయంలోనూ ప్రత్యేక జాగ్రత్తలతో చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

**విజయవాడ శాంతికి ప్రతీక:** విజయవాడ శాంతియుత వాతావరణానికి ప్రతీక అని.. దసరా ఉత్సవాలను విజయవంతం చేయడంలో కీలక భాగస్వాములమవుతామని వివిధ మతాల పెద్దలు పేర్కొన్నారు. తమనుంచి పూర్తి సహాయసహకారాలు ఉంటాయన్నారు. బుడమేరు వరదల సమయంలో ఐక్యతా భావంతో బాధితులకు అండగా నిలిచామని.. ఇలాంటి స్ఫూర్తితోనే మున్ముందుకూడా అడుగులు వేస్తామన్నారు. సమావేశంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీసీపీ కేజీవీ సరిత, ఎండోమెంట్ ఏసీ ఎన్.షణ్ముగం, డీఎండబ్ల్యూ అబ్దుల్ రబ్బానీ, వివిధ మతాల పెద్దలు తదితరులు హాజరయ్యారు.

# కాంట్రాక్టు లెక్చరర్లను, ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

**- అర్హులను ప్రభుత్వమే గుర్తించింది..- ఇది కొత్త డిమాండ్ కాదు - కాంట్రాక్టు లెక్చరర్లకు ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ అండగా ఉంటుంది...- ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డివి రమణ**



**విజయవాడ, సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి** గత ప్రభుత్వ పాలనాకాలంలో 2014కు ముందు కాంట్రాక్టు లెక్చరర్లుగా విధులలో చేరిన ఉద్యోగులను, లెక్చరర్ లను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించేందుకు 114 %+ూ% ప్రకారం, యాక్ట్ 39 ప్రకారం ప్రస్తుత కూటమి ప్రభుత్వం కొనసాగించాలని ఏపీ ఎన్జీజీవోస్ రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ ప్రభుత్వాన్ని కోరారు. గాంధీనగర్ లోని ధర్నా చౌక్ లో గురువారం ఇంటర్, పాలిటెక్నిక్, ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్టు లెక్చరర్స్ ఆంధ్రప్రదేశ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 36 గంటల ఆవేదన దీక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వివిధ శాఖలలో 2014 ముందు కాంట్రాక్టు ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న 11 వేల మంది ఉద్యోగులను గత ప్రభుత్వం శాశ్వత ఉద్యోగులుగా గుర్తించేందుకు జీవో నెంబర్ 114 ద్వారా విధివిధానాలు ప్రకటించి మూడువేల మందిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించిందని పేర్కొన్నారు. అదే జీవోను అమలు చేసేందుకు నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వివిధ శాఖలలో అర్హతలు కలిగి ఉండి ఇప్పటికీ కూడా వాడు శాశ్వత ఉద్యోగులుగా గుర్తింపు పొందలేకపోవడం విచారకరమన్నారు. ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ కాంట్రాక్టు లెక్చరర్లతో పాటుగా అర్హతలు కలిగి ఉండి శాశ్వత ఉద్యోగులుగా గుర్తింపు పొందలేక ఇబ్బంది పడుతున్న ఇతర శాఖల ఉద్యోగుల తరఫున కూడా ప్రభుత్వానికి ఈ ఉద్యోగుల ఆవేదనను తెలియజేస్తామన్నారు. మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్, పంచాయతీరాజ్, కాంట్రాక్ట్ లెక్చరర్లు, ఏపీ వైద్య విధాన పరిషత్తులు లో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులందరినీ ప్రభుత్వ నిబంధనగా అనుగుణంగా ఉన్నారు కాబట్టి రెగ్యులర్ చేయాలని కోరారు. వీరందరూ 2014 ముందు నియామకం పొంది ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలు అనుగుణంగా ఉన్నారని వారు ఇంతవరకు రెగ్యులర్ చేయకపోవడం శోచనీయమని అన్నారు...ప్రధాన కార్యదర్శి డివి రమణ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు ఏదైనా ఒక సమస్యను పరిష్కరించాలని లక్ష్యం పెట్టుకుంటే ఆ సమస్యలో నిజాయితీ ఉందా లేదా అని మాత్రమే పరిశీలిస్తారన్నారు. మహిళా కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ కాంట్రాక్టు ఉద్యోగులతో కలిసి పోరాడేందుకు సిద్ధంగా ఉందన్నారు. అవసరమైతే జేఏసీ తరఫున కూడా ఆందోళన కార్యక్రమాలకు కూడా పిలుపునిస్తామన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ నిరంతరం పోరాటాలకు సిద్ధంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీజీవో సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె. జగదీశ్వరరావు, ఏపీ కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి బి.జె. గాంధీ, రాష్ట్ర అధ్యక్షులు వై. జాన్ బాబు, ప్రధాన కార్యదర్శి జి.ఎల్. మాణిక్యం, డిగ్రీ కళాశాలల లెక్చరర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దాసరి రాజు, క్యాపిటల్ సిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు సివిఆర్ ప్రసాద్ తదితరులతో సహా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి మహిళా కాంట్రాక్టు లెక్చరర్లు పాల్గొన్నారు.

# ఔటఫాల్ డ్రైన్ లలో డీసిల్టింగ్ పనులు నిరంతరాయంగా జరుగుతుండాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆదేశాలు**





**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఔటఫాల్ డ్రైన్ లలో డీసిల్టింగ్ పనులు నిరంతరాయంగా జరుగుతుండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా వన్ టౌన్ తారాపేట, బి ఆర్ పి రోడ్, నెహ్రూ రోడ్, పాడి వీధి ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఔట్ ఫాల్ డ్రైన్ లోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని , ఇంజనీరింగ్ అధికారులు ప్రజారోగ్య అధికారులు సమన్వయంతో పని చేస్తూ వ్యర్థాలను తొలగిస్తూ, డీసిల్టింగ్ చేస్తూ ఉండాలని, మెషిన్లను వ్యర్థాలు తొలగించే ప్రక్రియలో పూర్తిస్థాయిలో ఉపయోగించాలని, అధికారుల ను ఆదేశించారు. తదుపరి వన్ టౌన్ గాంధీ మహిళా కళాశాల వద్ద అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. త్రాగునీటి సరఫరా వాడుకునేటి సరఫరా లో ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని, పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని, మరుగుదొడ్లు ఎప్పుడు పరిశుభ్రంగా ఉండాలని, ప్రజలకు మెరుగైన వసతులను కల్పించాలని విజయవాడ నగర పలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు.

# నూతన కట్టడాలు నిర్మాణం పనితీరుపై దుర్గమ్మ గుడి ఈ ఓ పర్యవేక్షణ



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భక్తుల సౌకర్యార్థం ఇంద్రకీలాద్రి కొండ దిగువున నూతనంగా నిర్మిస్తున్న అన్నదాన భవనం, లడ్డు పోటులలో దసరా ఉత్సవాల్లో అన్న ప్రసాదం తయారీ కేంద్రంలో వాటర్ ట్యాప్స్, క్యూ లైన్, కుకింగ్ ఏరియా, బఫే మీల్స్ ఏర్పాటుకు మార్కింగ్ పలు ఏర్పాటుపై కార్య నిర్వహణ అధికారి సూచనలు చేస్తూ దిశా నిర్దేశం చేశారు. వీరి వెంట అన్నదానం ఏఈఓ వెంకటరెడ్డి పెనుగంచిప్రోలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్ రమ ఏర్పాట్లకు సమాయత్తం అవుతున్నారు.గురువారం ఉదయం దేవస్థానం దేవస్థానం కార్యనిర్వహణాధికారి అన్నదానం తయారీ లడ్డు పోటు నందు రెండు చోట్ల తనిఖీలు నిర్వహించారు. దసరా నిమిత్తం తాత్కాలికంగా అన్న ప్రసాదం, లడ్డు ప్రసాదం తయారీ నిమిత్తం అన్ని ఏర్పాట్లు చేసామని, పనులు త్వరితగతిన పూర్తి కావడానికి దేవదాయ శాఖ కమిషనర్ శ్రీ కె. రామచంద్ర మోహన్ నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని ఈవో వి. కె. శీనా నాయక్ అన్నారు.దసరా ఉత్సవాల్లో భక్తులకు నిరంతరం అమ్మవారి ప్రసాదాలు అందించడానికి ఈ రెండు కొత్త ప్రాంగణాలు ఉపయోగపడతాయని, భక్తుల సౌలభ్యం కోసం ఉచితంగా అల్పాహారం, అన్న ప్రసాదం, ఉచిత ప్రసాదాలు, మూలా నక్షత్రం, విజయదశమి రోజుల్లో చిన్న లడ్డు పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.

### ( క్రీబ్కో)చైర్మన్ వల్లభనేని సుధాకర్ చౌదరి కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమసెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇటీవల ( క్రీబ్కో) చైర్మన్ గా ఎన్నికైన వల్లభనేని సుధాకర్ చౌదరి కి మాజీ కేంద్ర మంత్రి వర్యులు విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి శుభాకాంక్షలు తెలిపారు.సహకార రంగంలోని రెండవ అతిపెద్ద ఎరువుల కంపెనీ క్రిషక్ భారతి కో-ఆపరేటివ్ లిమిటెడ్ నూతన చైర్మన్ గా విజయవాడ కు చెందిన వ్యాపారవేత్త వల్లభనేని సుధాకర్ చౌదరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన తాడిగడప లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోఎమ్మెల్యే సుజనా చౌదరి ను మర్యాదపూర్వకంగా కలవగా సుజనా శుభాకాంక్షలు తెలిపారుసుధాకర్ చౌదరి సారధ్యంలో సహకార,వ్యవసాయ రంగాలు మరింత బలోపేతం అవుతాయని ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆకాంక్షించారు..

## విజయవాడ ఉత్సవ్ అడ్డు పడుతున్న వారూ వాస్తవాలు గ్రహించండి

**సీనియర్ తెదేపా నాయకులు రాజు సోలంకి జైన్**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ ఉత్సవ్ కి అడ్డు పడుతున్న వారెవ్వరైన వాస్తవాలు గ్రహించండని సీనియర్ తెదేపా నాయకులు రాజు సోలంకి జైన్ హితవు పలికారు.'విజయవాడ ఉత్సవ్'కు హైకోర్టు గ్రీన్ సిగ్నల్విజయవాడలో దేవదాయ భూముల్లో ఉత్సవ్ నిర్వహణకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల ఆయన బుధవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.దేవదాయ భూమిని వినియోగించవద్దన్న సింగిల్‌బెంచ్ ఆదేశాలపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టేవిధించింది. 56 రోజులకు రూ.45 లక్షలుఆదాయం వస్తుండటంతో అనుమతి ఇచ్చింది. అంటే ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నడూ రాష్ట్రానికి రాష్ట్ర ప్రజలకు నష్టం వచ్చే పని చేయదని కోర్టు తీర్పు ని బట్టి ప్రత్యర్థులు గ్రహించండని ఆయన హితవు పలికారు.ఈఉత్సవ్ నిర్వహణతో దేవదాయ శాఖకు ఆదాయంపెరుగుతుందని కోర్టు పేర్కొనడం నిజంగా ఈ ఉత్సావాలకు అడ్డు తగిలే ప్రయత్నం చేసిన వారికి చెంపపెట్టని రాజు సోలంకి జైన్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

### వికాస్ గ్రూపు ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో నేటి నుంచి.రెండు రోజుల ఇంజనీరింగ్, ఫార్మసీ మరియు లైఫ్ సైన్సెస్‌లో ఎమర్జింగ్ టెక్నాలజీలపై అంతర్జాతీయ సదస్సు




**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ రూరల్ మండలం నున్నలోని వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో (వీజీటీఎన్) ఈ నెల 19, 20 తేదీల్లో ఇంజనీరింగ్, ఫార్మసీ అండ్ లైఫ్ సైన్సెస్‌లో తొలి అంతర్జాతీయ సదస్సు (ఐసీఈటీఈపీఎల్ఎస్ - 2025)ను నిర్వహిస్తోంది. ఈ రెండు రోజుల కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఇతర రాష్ట్రాలతోపాటు అమెరికా సంయుక్త రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు, ప్రొఫెసర్లు తమ పరిశోధనా పత్రాలను సమర్పించనున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వికాస్ గ్రూపు ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ నరెడ్ల సత్యనారాయనరెడ్డి, డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పీఎస్ ఎనివాస్ తొలి అంతర్జాతీయ సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, విట్ - ఏపీ ప్రొఫెసర్ డాక్టర్ అనిల్ విఠల్ రావు మరియు నిట్-వరంగల్ ప్రొఫెసర్ డాక్టర్ అంబా ప్రసాద్ ఈ సదస్సుకు హాజరై తమ ముఖ్య ఉపన్యాసం ఇస్తారన్నారు. దేశవ్యాప్తంగానూ, అమెరికాకు చెందిన విద్యార్థులు, అధ్యాపకుల నుండి 328 పరిశోధనా పత్రాలు వచ్చాయని, వాటిలో 112 అత్యుత్తమ నాణ్యత గల పత్రాలు ప్రదర్శన కోసం షార్ట్‌లిస్ట్ చేసినట్లు చెప్పారు. తొలి ఐసీఈటీఈపీఎల్ఎస్ - 2025 పరిశోధన , అభివృద్ధి, విద్యా ఆవిష్కరణ, అంతర్-విభాగ సహకారంపై పెరుగుతున్న ప్రాధాన్యతను ఈ సదస్సు ప్రతిబింబిస్తుందని వారు నొక్కి చెప్పారు. సదస్సులోసమర్పించని అన్ని పత్రాలను స్కోపస్, బెంథమ్ సైన్స్, వెబ్ ఆఫ్ సైన్స్‌లలో ప్రచురించి ఇండెక్స్ చేస్తామని, సహకారులకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని కూడా వారు ప్రకటించారు. ఈ సమావేశం జ్ఞానాన్ని మార్పిడి చేసుకోవడానికి, పరివర్తనాత్మక ఆలోచనలను చర్చించడానికి, స్థిరమైన అభివృద్ధి, సామాజిక పురోగతికి దోహదపడటానికి ఒక వేదికను అందించడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. రెండు రోజుల అంతర్జాతీయ సదస్సులో సివిల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ %ఽ% కమ్యూనికేషన్, కంప్యూటర్ సైన్స్, వ్యవసాయం, ప్రాథమిక శాస్త్రాలు, ఫార్మసీ, ఎలక్ట్రికల్ నిర్వహణతో సహా విభిన్న డొమైన్‌లను కవర్ చేస్తాయన్నారు. నిపుణులు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు ఈ రంగాలలో అత్యాధునిక పురోగతిని పంచుకుంటారని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో ఐసీఈటీఈపీఎల్ఎస్ - 2025కు వీజీటీఎన్ పరీక్షల నియంత్రణాధికారి %ఽ% అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వీఎల్ఎన్ ఫణి పొన్నపల్లి, సహ-కన్వీనర్లు టీ కిషోర్ రెడ్డి, జీ శేఖర్ రెడ్డి, టెక్నికల్ ప్రోగ్రామ్ కమిటీ సభ్యుడు, ఐక్యూఏసీ డీన్ డాక్టర్ సీహెచ్ కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ నూతన బార్ పాలసీ 2025-28 లాటరీ ద్వారా బార్ల కేటాయింపు

**విజయవాడ, సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూడేళ్ల కాలానికి (01.09.2025 నుండి 31.08.2028 వరకు) ప్రకటించిన కొత్త బార్ పాలసీలో భాగంగా ఎన్టీఆర్ జిల్లాలో సాధారణ కేటగిరీ విభాగంలో 130 బార్లు, గీతకులాల వారికి ప్రత్యేకంగా 10 బార్లు కేటాయించడం జరిగింది. తొలి విడత నోటిఫికేషన్ లో భాగంగా ఓపెన్ కేటగిరీలో 69 బార్లు, గీత కులాలవారికి కేటాయించిన 10 బార్లు మొత్తం 79 బార్ల కేటాయింపు గతంలో పూర్తి అయ్యింది. ఎన్టీఆర్ జిల్లాలో ఓపెన్ కేటగిరీలో మిగిలిపోయిన 61 బార్ల కేటాయింపునకు ఈ నెల 3వ తేదీన మళ్ళీ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. గడువు ముగిసే సమయానికి (17.09.2025) ఓపెన్ కేటగిరీలో ప్రకటించిన 61 బార్లకుగాను 7 బార్లకు మాత్రమే మొత్తం 28 దరఖాస్తులు వచ్చాయి. 54 బార్లకు ఒక్క అప్లికేషన్ కూడా రాలేదు. వీటిలో నిబంధనల ప్రకారం కనీసం 4 దరఖాస్తులు వచ్చిన 7 బార్ల కేటాయింపు ప్రక్రియ ముందే



ప్రకటించిన విధంగా గురువారం ఉదయం 8.00 గం. నుంచి విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగింది. జిల్లా ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ అధికారి ఎస్.శ్రీనివాసరావు, దరఖాస్తుదారుల సమక్షంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ చే లాటరీ విధానంలో పారదర్శకంగా బార్లు కేటాయించడం జరిగింది. రెండవ విడత నోటిఫికేషన్ ద్వారా బార్ల కేటాయింపు పూర్తయిన తరువాత ఇంకా 54 బార్లు దరఖాస్తులు రాని కారణంగా ఆగిపోయాయి. తిరువూరు నగర పంచాయతీ పరిధిలో ఒక బారు, జగ్గయ్యపేట మున్సిపాలిటీ పరిధిలో ఒక బారు, కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఆరు బార్లు మరియు విజయవాడ నగర పరిధిలోని 46 బార్లు మిగిలిపోయిన వాటిలో ఉన్నాయి.విజేతలైన దరఖాస్తుదారులు అందరూ నిర్ణయించిన సాంవత్సరిక లైసెన్సు ఫీజులో 6వ వంతు సొమ్ము ఈరోజు ప్రభుత్వానికి చలానా రూపంలో చెల్లించాలి.

## గుడివాడ పట్టణంలో ఘనంగా జరిగినఎంపీ వల్లభనేని బాలసౌరి పుట్టినరోజు వేడుకలు

**రైల్వే గేట్లపై నిర్మితమవుతున్న ఫ్లై ఓవర్ కు ఎంపీ బాలసౌరి పేరు పెట్టాలని విజ్ఞప్తి చేసిన జనసేన నాయకులు..**



**గుడివాడ : సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక కాకర్ల వీధిలోని మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలసౌరీ పుట్టినరోజు వేడుకలు గురువారం ఉదయం ఘనంగా జరిగాయి. జనసేన జిల్లా నాయకులు దాసరి మహేష్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పలువులు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు. ముందుగా కూటమి నాయకులు ఎంపీ బాలశౌరీ పుట్టినరోజు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దాసరి మహేష్ వితరణగా సమకూర్చిన పాఠశాల తరగత గదులకు అవసరమైన సీలింగ్ ఫ్యాన్లను కూటమి నాయకులు పాఠశాల అధ్యాపకులకు అందజేశారు. ప్రజా నాయకుడు బాలశౌరి భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు ప్రజా జీవితంలో విజయవంతంగా సాగాలని ఈ సందర్భంగా కూటమి నాయకులు ఆకాంక్షించారు. బాలశౌరి కృషి ఫలితంగా ఒక్క గుడివాడ నియోజకవర్గంలోని వందలాది కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని నాయకులు పేర్కొన్నారు. ఎంపీ బాలసౌరి అవిశ్రాంత శ్రమ ఫలితంగా గుడివాడ రైల్వే గేట్లపై నిర్మితమవుతున్న భారీ ఫ్లేవర్ కు ఆయన పేరు పెట్టాలని జనసేన నాయకుడు దాసరి మహేష్ విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి నితిన్ గడ్కారి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాములను కలిసి వినతి పత్రాలు అందిస్తామని మహేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, సీనియర్ టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, జనసేన నాయకులు వేమూరి త్రినాథ్, బోయిన చంటి, షేక్ మీరా షరీఫ్, పులి మణికుమార్, చింతా రామకృష్ణ, బొగ్గవరపు దినేష్ కన్నా, టి.కృష్ణంరాజు, పట్టణ ప్రముఖులు మాటూరి రంగనాథ్, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి గగారిన్, టిడిపి నాయకులు కోడూరి ప్రభు, దేవాది నాగేశ్వరరావు, ఎంపీ బాలశౌరీ అభిమానులు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గుడివాడ పురపాలక సంఘ లోగో ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాము

**అనేక ప్రత్యేకతలతో లోగో రూపొందించిన మున్సిపల్ యంత్రాంగాన్ని అభినందించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..**



**గుడివాడ సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి:** గుడివాడ మున్సిపల్ యంత్రాంగం రూపొందించిన పురపాలక సంఘ లోగోను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆవిష్కరించారు. 1937లో ఆవిర్భవించిన గుడివాడకు లోగోను రూపొందించుకోవడం సంతోషకరమని ఈ సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేశారు. గుడివాడ ప్రజావేదిక కార్యాలయంలో గురువారం ఉదయం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. మున్సిపల్ అధికారులతో కలిసి పురపాలక సంఘ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాముకు.. లోగో ప్రత్యేకతలను కమిషనర్ సింహాద్రి మనోహర్ మరియు అధికారులు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ 1937లో ఆవిర్భవించిన పురాతనమైన గుడివాడ పురపాలక సంఘానికి నేటి వరకు లోగో లేకపోవడం విచారకరమన్నారు. పురపాలక సంఘాన్ని అభివృద్ధి చేద్దాం అన్న ఆశయంతో అనేక ప్రత్యేకతలతో అత్యద్భుతంగా లోగో రూపకల్పన జరిగినట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు. 8 దశాబ్దాలు దాటిన గుడివాడ పురపాలక సంఘంలో అభివృద్ధి అంతంత మాత్రమే ఉండడం విచారకరమని.. గుడివాడ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికల రూపొందించినట్లు ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. గత ప్రభుత్వా పుణ్యమా అంటూ గుడివాడలో పనిచేయడానికి మంచి ఉద్యోగులు వచ్చే పరిస్థితి ఉండేది కాదని అలాంటి స్థితి నుండి నేడు సమర్ధవంతమైన అధికారులను గుడివాడ తీసుకొచ్చామని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించడం.. అవసరమైన చోట్ల రోడ్లు వేయడం.. వర్షాకాల సీజన్లో దోమలు లేకుండా నిర్మూలించడం తదితర విషయాల్లో తాము తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చినట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు. పట్టణ సుందరీకరణ దిశగా అడుగులు వేస్తున్నామని.. ఇప్పటికే ప్రణాళికల రూపొందించి ఆచరణలో పెట్టామని, సుందరీకరణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రావు, ఎం.ఈ ప్రసాద్, అసిస్టెంట్ టౌన్ ప్లానర్ ఏసుబాబు, డి.ఈ శివాజీ, ఏ ఈ రాజేష్, ఎకౌంట్స్ ఆఫీసర్ జీటీ నాయుడు, లోగో రూపకర్త ఉదయ్ గోటేటి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం హుండీ ఆదాయం రూ.6.62.లక్షలు

**గుడివాడ : సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మెయిన్ రోడ్డు లోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన హుండీలను దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో గురువారం తెరిచి లెక్కించారు. దేవాదాయ శాఖ తనిఖీ అధికారి ఉయ్యూరు సుధాకర్ పర్యవేక్షణలో దేవస్థానం హుండీలను తెరిచి దేవస్థానం కాలక్షేపం మండపంలో భక్తులు లెక్కించారు. మే 19 నుండి సెప్టెంబర్ 18 వరకు మధ్యకాలంలో హుండీలను తెరిచి లెక్కించగా రూ.6,02.694 లక్షల ఆదాయం వచ్చినట్లు దేవస్థాన కమిటీ చైర్మన్ సాయన రాజేష్, ఈవో యార్లగడ్డ వాసులు తెలియజేశారు. స్వామివారి నవరాత్రి మహోత్సవాలు మరియు ఆదివారం నిర్వహించిన అఖండ అన్న సమారాధన విజయవంతం చేసిన భక్తులకు ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలియజేశారు. లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు లోయ వాసు, పంచుమర్తి శ్రీనివాసరావు, రమణమూర్తి, పోతురాజు, వీరమాచినేని శైలజ, విజయలక్ష్మి, శారద, దుర్గ భవాని, పలు ధార్మిక సంస్థల సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**ఆలయ అభివృద్ధికి విరాళం..**శ్రీ విగ్నేశ్వర స్వామి వారి దేవస్థానం అభివృద్ధి నిమిత్తం గుడ్లవల్లేరు మండలం, పెసరమిల్లి గ్రామం వాస్తవ్యులు అల్లూరి రామ శాస్త్రులు, లలితాదేవి దంపతులు రూ॥ 25,116/-లు విరాళముగా దేవస్థానం చైర్మన్ సాయన రాజేష్ కు అందచేసిన్నట్లు ఈ.ఓ. వై శ్రీనివాసరావు (వాసు) బుధవారం



సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారిని దేవస్థానం అర్చకులు ఆశీర్వదించి శేష వస్త్రం, ప్రసాదం అందజేసారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది పి.వి. మురళి తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ అభివృద్ధి ప్రధాత బాలశౌరీ సేవలు అభినందనీయం

**-గుడివాడ జనసేన ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్**



**గుడివాడ : సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి) :** మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి పుట్టిన రోజు సందర్భంగా గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో గుడివాడ జనసేన పార్టీ కార్యాలయంలో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ గుడివాడ అభివృద్ధి ప్రధాత అయిన బాలశౌరీ గుడివాడ కు చేసిన మేలు ఎప్పటికి గుడివాడ ప్రజలు మరువరన్నారు. బాలశౌరీ ఇలాంటి పుట్టినరోజులు మరిన్ని చేసుకోవాలని గుడివాడ నియోజకవర్గం జనసేన పార్టీ తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాస రావు, పట్టణ ఉపాధ్యక్షులు వేమూరి త్రినాథ్, టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, ఐటి కోఆర్డినేటర్ చింత రామకృష్ణ, కోసూరి ఆంజనేయులు, సీతారాం, ఇమ్మిడిశెటీ భాను, సుధాబత్తుల వెంకటేష్, పవన్ సాయి, పడల పూర్ణ, జనపాల కిరణ్, షరీఫ్, తోట వెంకటేష్, తోట ఏసు, లంకపల్లి రాజా, ఎలక్ట్రీషియన్ శ్రీను, కొండలరావు మరియు వీరమహిళలు కళ్యాణి, దుర్గా, సౌమ్య, భవాని, టీడీపీ నాయకులు దేవాది నాగేశ్వరరావు, ప్రభు, చిరంజీవి అభిమాన సంఘం నాయకులు బోయిన చంటి, దాసరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నేత సందు పవన్ ఆధ్వర్యంలోఎం.పి. వల్లభనేని బాలశౌరీ జన్మదిన వేడుకలు..



గుడివాడ : **సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి** మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి జన్మదినోత్సవం సందర్భంగా గుడివాడ పట్టణం కొత్త మున్సిపల్ ఆఫీస్ నందు జనసేన నేతలు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చేకూరి జగన్మోహన్ రావు పాల్గొన్నారు. తొలుత జనసేన నాయకులు పంచకర్ల అమర్, చిరంజీవి యువత అధ్యక్షులు మేక మురళీకృష్ణ, కోనా కేశవలతో కలిసి సందు పవన్ కేకు కట్ చేసి కూటమి నాయకులకు శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మచిలీపట్నం పార్లమెంటరీ పరిధి లోని నియోజకవర్గాల్లో నేడు అభివృద్ధి జరగడానికి ఎంపీ బాలసౌరి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని, అలానే గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము, పార్లమెంట్ సభ్యులు బాలశౌరీ ఇరువురు రామలక్ష్మణులు లాగా గుడివాడ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని కొనియాడారు. ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయ సాధనాల కోసం అలుపెరగకుండా కృషి చేస్తున్నారు అని బాలశౌరీని జనసేన నేతలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొదమల గంగాధర్, పట్టణ జనసేన నాయకులు గాడి కిరణ్, బురిడీ శాంతి నాయుడు, మోగసాల ఆదినారాయణ, కందికొండ దుర్గ, వంగలపూడి రాము, కొల్లూరి కిరణ్, కొట్టే శివ, కోలా రాజు, పుచ్చకాయల బుజ్జి, గరికిపాటి బాలాజీ, తూము వెంకటరత్నం, భాగి సుమంత్, సాయిన నాని, గడ్డం శ్రీనివాసరావు, శేషగిరిరావు, మోహన్ రావు, రాధా రంగా మిత్రమండలి అధ్యక్షులు వద్దే గిరి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మైలవరం పోలీస్ స్టేషన్ లో పిట్ ఎన్.డి.పి.ఎస్.యాక్ట అమలు

**ముద్దాయి చిందే బాజీ పై ప్రివెంటివ్ డిటెన్షన్ ఆర్డర్స్ ను నమోదు**



**మైలవరం సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి:**జిల్లాలో మాదకద్రవ్యాలను నిర్మూలించడమే లక్ష్యంగా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మైలవరం పట్టణ పోలీస్ స్టేషన్లో పిట్ ఎన్ డి పి ఎస్ యాక్ట్ ను అమలు చేసినట్లు మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ దాడి చంద్రశేఖర్ గురువారం ప్రకటనలో తెలిపారు.మాదకద్రవ్యాలు విక్రయిస్తూ, యువతలో వ్యసనాన్ని పెంచుతూ, సమాజ శాంతి భద్రతకు ముప్పు కలిగిస్తున్న వ్యక్తి మైలవరం పట్టణంలోని శాంతినగర్ కి చెందిన చిందే బాజీ (37) పై ఎక్సైజ్ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ వారి ఆదేశాల మేరకు ప్రివెంటివ్ డిటెన్షన్ ఆర్డర్స్ ను నమోదు చేశామన్నారు.చిందే బాజీపై 31 మే 2025 న మైలవరం పోలీస్ స్టేషన్ లో నమోదు క్రైమ్ నెంబర్.156/2025 U/s 8(ఎ) r/w 20(ఎ)(ii) (B) ఎన్.డి.పి.ఎస్. క్రిమినల్ నేపథ్యం, మైలవరం పట్టణంలో బాజీ గంజాయి తెచ్చి విరివిగా ఇతరులకు విక్రయిస్తున్నాడని వెలుగులోకి వచ్చిందని సిఐ తెలిపారు.అయితే అతని నేర స్వభావాన్ని పరిగణనలోకి తీసుకొని, అతని పై ప్రివెంటివ్ డిటెన్షన్ చర్యలు (పిట్ ఎన్.డి.పి.ఎస్.యాక్ట్ 1988 సెక్షన్ 3(1)) చేపట్టబడ్డాయని వెల్లడించారు.చిందే బాజీపై ఇప్పటివరకు 11 క్రిమినల్ కేసులు నమోదయ్యాయనీ, వాటిలో 4 ఎన్.డి.పి.ఎస్. కేసులు, 7 ఇతర క్రిమినల్ కేసులు ఉన్నాయని సీఐ చంద్రశేఖర్ ఆ ప్రకటనలో తెలియజేశారు. మైలవరం పోలీస్ స్టేషన్ లో రెండు, మైలవరం ఎస్ఈబి పోలీస్ స్టేషన్లో ఒకటి, తెలంగాణ రాష్ట్రం ఖమ్మం-1 ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ లో ఎన్.డి.పి.ఎస్. కేసులు నమోదు నమోదయినట్లు తెలిపారు.అలాగే మైలవరం పోలీస్ స్టేషన్ లోనే చిందే బాజీ పై మరో 6 క్రిమినల్ కేసులు ఉన్నాయని, జి.కొండూరు పోలీస్ స్టేషన్ లో 2009 లో నమోదైన ఓ క్రిమినల్ కేసులో ముద్దాయి బాజీ కి మూడేళ్లు జైలు శిక్ష విధించడం జరిగిందని సిఐ వెల్లడించా రు.ముఖ్యంగా చిందే బాజీ పట్టుబడిన 4 గంజాయి కేసులలో ఇప్పటివరకు మొత్తం 27 కిలోల 170 గ్రాముల గంజాయి స్వాధీన పరుచుకున్నట్లు తెలియజేశారు.మరోవైపు మైలవరం ఏసిపి వై. ప్రసాదరావు పర్యవేక్షణలో సర్కిల్ ఇన్స్పెక్టర్ దాడి చంద్ర శేఖర్ సూచనలతో ఎస్.ఐ కె. సుధాకర్ ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తు మరియు సామాజిక శాంతి రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారు.

## వీఆర్ఏలు ధర్నా



**తిరువూరు, సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి** తిరువూరు రెవిన్యూ కార్యాలయం ఆవరణలో గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా వీఆర్ఏల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లు పే స్కేల్ వెంటనేఅమలు చేయాలి, అక్రమ డ్యూటీలు నిలిపివేయాలి, నామినీలను వీఆర్ఏలుగా నియమించాలనీ ప్రభుత్వం తన న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు ధర్నా కొనసాగిస్తామని తెలియజేశారు.

## పిల్లల ఓబకాయం గురించి తల్లులకు వివరించిన ఐసిడిఎస్



**పెనుగంచిప్రోలు, సెప్టెంబర్ 18( వార్త ప్రభ )** ఎన్టీఆర్ జిల్లా ఐసిడిఎస్ చిల్లకల్లు ప్రాజెక్టు పరిధిలో ఉన్న పెనుగంచిప్రోలు గ్రామంలో పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా గురువారం రెండో రోజు పిల్లల బరువులు తీస్తూ ఓబకాయం గురించి తల్లులకు మరియు వాళ్ళ వాడుకునే ఆయిల్ చక్కర చాలా తగ్గించుకొని వాడాలని తల్లులకు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఆశలు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు రిఫరీగా స్టేడియం బాస్కెట్‌బాల్ కోచ్ మల్లిఖార్జునరావు



**గుడివాడ : సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అక్టోబర్ 4వ తేదీ నుండి 10వ తేదీ వరకు డెహ్రాడూన్, ఉత్తరాఖండ్ రాష్ట్రం నందు -50వ సబ్ జూనియర్స్ జాతీయ స్థాయి బాస్కెట్బాల్ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలకు జాతీయ స్థాయి రిఫరీగా స్టేడియం బాస్కెట్బాల్ కోచ్ జరి మల్లిఖార్జునరావు వ్యవహరించనున్నారు. ఈ పోటీలలో స్టేడియం బాస్కెట్బాల్ క్రీడాకారులు "గూడవల్లి రాకేష్ వీర మాధవ్" మరియు " దేశాబత్తుల జన్సీస" వీరివురు 10వ రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలలో వ్యక్తిగత క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కాబడినారు. వీరు ఈనెల 15వ తేది నుండి 30వ తేది వరకు చిత్తూరులో నిర్వహిస్తున్న నేషనల్ క్యాంప్ నందు శిక్షణ తీసుకుని అకోబర్ 4వ తేది నుండి 10వ తేది వరకు జరగనున్న జాతీయస్థాయి పోటీలలో పాల్గొననున్నారు. ఇంతటి జాతీయ స్థాయి పోటీలకు ఎన్.టి.ఆర్. స్టేడియం కోచ్ రిఫరీగా ఎన్నిక అవ్వడం గుడివాడ పట్టణానికి, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎంతో గర్వకారణమని, ఈ జాతీయ స్థాయి పోటీలలో మల్లిఖార్జున రావు తన యొక్క విధులను సక్రమంగా నిర్వహించి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని స్టేడియం నందు జరిగిన అభినందన సభలో ఎన్.టి.ఆర్. స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాస రావు మరియు సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్ లు మరియు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు అభినందించినారు.

27 నుండి ఎన్.టి.ఆర్. స్టేడియంలో రాష్ట్ర స్థాయి

## ఓపెన్ ఇన్విటేషన్ బాస్కెట్‌బాల్ పోటీలు..

**గుడివాడ : సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 2025-2026 సాంవత్సరిక క్రీడా ప్రణాళికలో భాగంగా ఎన్.టి.ఆర్. స్టేడియం కమిటీ సెప్టెంబరు 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు 1వ ఎన్.టి.ఆర్. మెమోరియల్ రాష్ట్రస్థాయి పురుషుల ఓపెన్ ఇన్విటేషన్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఎన్.టి.ఆర్. స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాస రావు తెలపారు. గురువారం ఉదయం జరిగిన విలేకరుల సమావేశంలో వైస్ చైర్మన్ యలవర్తి మాట్లాడుతూ ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్‌కు సంబంధించిన టీమ్లు మాత్రమే పాల్గొనవలెనని అన్నారు. ఈ పోటీలు డే అండ్ నైట్ ఫ్లడ్ లైట్స్లో జరుగును అని తెలిపారు. ఈ పోటీలు బాస్కెట్బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌ని పాటిస్తూ నిర్వహించబడునని, రిఫరీల నిర్ణమయే తుది నిర్ణయము అని యలవర్తి స్పష్టం చేశారు. అలాగే ఈ పోటీలు కేవలం ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులకు మాత్రమే అన్నారు. ఈ పోటీలలో పాల్గొను క్రీడాకారులకు భోజన వసతి కల్పించబడును. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.15000/- లు, రెండవ బహుమతిగా రూ.10,000/-లు, మూడవ బహుమతిగా రూ.7,000/- రూపాయలు, టోర్నమెంట్ బెస్ట్ షూటర్కు రూ.1500/-లు మరియు టోర్నమెంట్ బెస్ట్ ప్లేయర్కు రూ.1500/- ఇవ్వబడునని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, స్టేడియం బాస్కెట్‌బాల్ కోచ్ (సెల్ నెం. 8886926773) పాల్గొన్నారు.

## ఆర్డిటి విషయం లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జోక్యం చేసుకోవాలి

**ఎఫ్.సి.ఆర్.ఏ.సంస్థ విషయంలో ప్రధానమంత్రి కి విజ్ఞప్తి చేయాలని, పవన్ కళ్యాణ్ కి డా. పోతుల నాగరాజు విన్నపం**



**అనంతపురం, సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి** రాయలసీమ జిల్లాల ప్రజల జీవనాడి, అనంతపురం జిల్లా ప్రజల గుండె కాయ అయిన ఆర్డిటి సంస్థ మనుగడను కేంద్ర ప్రభుత్వం యొక్క నిర్ణయం తో తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నదన్నారు.గత కొన్ని నెలలుగా ఆ సంస్థ మీద జరుగుతున్న ప్రచారాలు, ఆ సంస్థ భవిష్యత్తు కోసం చేస్తున్న ఉద్యమాలు, గతంలో ఏం ఒక్క సంస్థ కోసం ఇలా జరగడం లేదన్నారు.దీనికి ప్రజా ప్రతినిధులు యొక్క చేతకాని తనం, ఈ జిల్లా ప్రజలకు తీరని నష్టం జరుగుతుందన్నారు.ఇలాంటి తరుణం లో కేంద్ర ప్రభుత్వ పెద్దలకు, ప్రధాన మంత్రి గారికి అత్యంత ఆప్తుడు రాష్ట్ర ఉపాముఖ్యమంత్రి ఈ సంస్థ యొక్క మనుగడ కు ముందుకు రావాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (ఆర్ పి ఎస్ ) వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు పవన్ కళ్యాణ్ కి విజ్ఞప్తి చేస్తూ, ఎఫ్.సి.ఆర్.ఏ. పునరుద్దరణ కోసం కేంద్ర ప్రభుత్వం తో చర్చించి, ఈ సమస్య పరిష్కారం కోసం ప్రధానమంత్రి తో మాట్లాడాలని, రాయలసీమ జిల్లా లోని దళిత, గిరిజన, బలహీన వర్గాల ప్రజలకు, రైతులకు, మహిళలకు, వికలాంగులకు న్యాయం చేయాలని పత్రిక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేస్తున్నట్లు పోతుల నాగరాజు తెలిపారు.

# రెండు మండలాలను విజయవాడలో కలపండి

**- అసెంబ్లీలో శాసనసభ్యులు యార్లగడ్డ వినతి**



**గన్నవరం :సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి** తాగునీరు, చెత్త సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న గన్నవరం, విజయవాడ రూరల్ మండలాలను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రభుత్వానికి కోరారు. గురువారం ప్రారంభమైన రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాల్లో యార్లగడ్డ పలు సమస్యలను ప్రస్తావించారు. ప్రకాశం బ్యారేజీకి కూతవేటు దూరంలో ఉన్న గన్నవరం నియోజకవర్గంలోని విజయవాడ రూరల్ మండలం లో ఉన్న తొమ్మిది గ్రామాల ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ తొమ్మిది గ్రామాల్లోని నీటిలో టీడీఎస్ (టోటల్ డిజాలవ్డ్ సాలిడ్స్ ) 2 వేల నుండి 3 వేల వరకు ఉందని ఈ నీటిని తాగునీటి అవసరాలకు వినియోగించడం సురక్షితం కాదన్నారు. ఈ గ్రామాలకు తాగునీటి అందించేందుకు విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామంలో రూ.2500 కోట్లతో చేపట్టిన పథకం వల్ల ఏమాత్రం ప్రయోజనం లేదన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా కరెన్సీ నగర్ వరకు ఉన్న తాగునీటి పైపులైను ను ముందుకు పొడిగిస్తే ఈ గ్రామాల ప్రజలకు తక్కువ ఖర్చుతో కృష్ణానది నీటిని అందించవచ్చని యార్లగడ్డ సూచించారు. విజయవాడ నగర ప్రజలతో సమానంగా పన్నులు చెల్లిస్తూ సరైన వసతులు లేక ఈ తొమ్మిది గ్రామాల్లోని ప్రజలు ద్వితీయ శ్రేణి పౌరులుగా జీవించాల్సి వస్తుందని ఎమ్మెల్యే వెంకట్రావ్ ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా చెత్త సమస్య రోజురోజుకీ తీవ్ర రూపం దాలుస్తుందని దీని పరిష్కారం కోసం గన్నవరం నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలంలోని తొమ్మిది గ్రామాలను, గన్నవరం మండలాన్ని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలని శాసనసభ ద్వారా సంబంధిత మంత్రికి యార్లగడ్డ విజ్ఞప్తి చేశారు. ఏళ్ళ తరబడి ఒకే చోట పనిచేస్తున్న పిఎసిఎస్ కార్యదర్శులను బదిలీ చేయాలని గత అసెంబ్లీ సమావేశాల్లో కోరితే ఇంతవరకు స్పందించలేదని వీరిని బదిలీ చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా లేదా అని సూటిగా ప్రశ్నించారు. విజయ డయిరీ బాపులపాడు మండలంలో నిర్మించిన కామధేను ప్లాంట్లో జరిగిన అక్రమాలకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే ప్రభుత్వానికి అందజేసి విచారణ కోరితే విచారణ జరిపిస్తామని ఇచ్చిన హామీ అమలు చేయలేదని విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటారా లేదా అని యార్లగడ్డ నిలదీశారు.

## కాకినాడ జిల్లాకు పిఠాపురం మహారాజా పేరు పెట్టాలి- డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి



**కాకినాడ సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగు భాషకు చిరస్మరణీయమైన రచనలు అందించి, గొప్ప సంస్కరణ వాదిగా తెలుగు ప్రజలకు ఎనలేని సేవలు చేసిన మహనీయుడు పిఠాపురం మహారాజా అని ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్, ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి అన్నారు.పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రస్తుత కాకినాడ జిల్లాకు పిఠాపురం మహారాజా పేరు పెట్టాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లాకు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.పిఠాపురం మహారాజా రావు సూర్యారావు బహుదూర్ సంఘ సంస్కరణకు, విద్యాభివృద్ధికి,దళిత జనోద్ధరణకు,విశేషంగా కృషి చేసారన్నారు. తెలుగు భాష వికాసానికి శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు తయారు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కవులను రచయితలను శ్రీ కృష్ణ దేవరాయల తర్వాత అదే స్థాయిలో ఆదరించారన్నారు. మహిళా అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన మహనీయుడన్నారు.తెలుగు ప్రాంతంలో సాంస్కృతిక వికాసానికి దోహదం చేసిన వారి పేరును ప్రభుత్వం ఈ జిల్లాకు పెట్టడం సముచితంగా ఉంటుందని అభిప్రాయ పడ్డారు.ఆదిత్య విద్యాసంస్థలు, పిఠాపురం మహారాజా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అక్టోబర్ ఐదవ తేదీన పిఠాపురం మహారాజా వారి జయంతి సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జాతీయ స్థాయి కథ, కవితా సంపుటాల పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తున్నామని తెలిపారు.

## గ్రామీణ ప్రాంతాలలో గ్రామ పంచాయతీలకు కుచ్చుటోపి



**విస్సన్నపేట సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండలంలో రియల్ ఎస్టేట్ వెంచర్ల దారులు గ్రామ పంచాయతీలకు కుచ్చుటోపి పెడుతున్నారంటే అది నిజమనే చెప్పాలి. గ్రామీణ ప్రాంతాలలో దశాబ్ద కాలంగా రియల్ ఎస్టేట్ బ్రోకర్లు వెంచర్లు వేస్తూ ప్రభుత్వ నాళాలతో పని లేకుండా అధికారుల పర్యవేక్షణతో సంబంధం లేకుండా కోట్లాది రూపాయల ప్లాట్లను హాట్ కేకుల వలె అమ్మకాలు జరుపుతూ లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్నట్లు తెలుస్తోంది. వెంచర్ దారులు గ్రామపంచాయతీకి ఇవ్వవలసిన పది శాతం భూమిని కొందరు తొలుత చూపించి ఆ తర్వాత అమ్మకాలు జరుపుతూ ఉంటే మరి కొందరు అనాధరైజెడ్ వెంచర్లు వేస్తూ కొనుగోలు దారులను ఇబ్బంది పెడుతున్నట్టు పలుగురనుకుంటున్నారు. ప్రభుత్వ ఆమోదం పొందని వెంచర్లు వలన స్థలం కొనుక్కున్న యజమానులు బ్యాంకు రుణాలు అందక దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని సర్వత్రా వినిపిస్తుంది. అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణ అవసరమని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## శ్రీలంకలో నిర్బంధంలో ఉన్న మత్స్యకారులు విడుదలకు చర్యలు: ఎంపీ సానా సతీష్

**మత్స్యకార కుటుంబాలకు నిత్యావసర వస్తువుల అందజేత**



**కాకినాడ,సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీలంకలో నిర్బంధంలో ఉన్న కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకారులలో రెండు కుటుంబాలు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయాన్ని సంప్రదించి, తమ కుటుంబ సభ్యుల క్షేమం గురించి ఆందోళన వ్యక్తం చేసారు.ఈ నేపథ్యంలో రాజ్యసభ ఎంపీ ఢిల్లీలో ఉన్న సంబంధిత అధికారులతో మాట్లాడి వారి తాజా క్షేమ సమాచారం కుటుంబ సభ్యులకు తెలిపారు. 2025 సెప్టెంబర్ 12వ తేదీన జాఫ్నా కాయ్ట్స్ కోర్టు,ఈ నలుగురు మత్స్యకారులను వారి పడవతో సహా విడుదల చేయాలని,భారత దేశ సముద్ర జలాల సరిహద్దు వరకు విడిచిపెట్టేల శ్రీలంక నౌక దళానికి ఆదేశాలు జారీ చేస్తూ ఈనెల 26వ తేదీ లోపు అమలు జరిగేలా చూడాలని సూచించారు.ఈ మొత్తం ప్రక్రియను శ్రీలంక రక్షణ మంత్రిత్వశాఖ ద్వారా పర్యవేక్షణ చేస్తూ,మత్స్యకారులు వీలైనంత త్వరగా సురక్షితంగా తిరిగి రావడానికి చర్యలు తీసుకుంటున్నారు. జరిగిన విషయాలను సంబంధిత కుటుంబాలకు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయ సిబ్బంది తెలియజేసి, నిత్యవసర వస్తువులను అందజేసి వారికీ మనోధైర్యాన్ని కల్పించారు.

## అన్నదానం కు 1,01,116/ రూపాయలు విరాళం



**పెనుగంచిప్రోలు, సెప్టెంబర్ 18( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం,లో జరుగు నిత్య అన్నదానం నకు ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ , మొగలరాజపురం వాస్తవ్యులు సూర్యదేవర బాలకృష్ణ రావు, మెక్ ఇంజనీర్స్ ఎరెక్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పేరు పై శ్రీ తిరుపతమ్మ అమ్మవారి నిత్య అన్నదాన పథకమునకు 1,01,116 రూపాయలు( ఒక లక్ష పదకొండు వందల పదహారు రూపాయలు) విరాళము ఆలయ ఎఇఓ జంగం శ్రీనివాసరావుకు గురువారం అందజేశారు. వారికి ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్, ఆలయ అర్చకులు, వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి, అమ్మవారి శేష వస్త్రములు, తీర్థప్రసాదములు అందజేశారు.

## జల సంరక్షణ ప్రజలందరి సామాజిక భాధ్యత...

**విజయవాడలో జరిగిన ప్రపంచ జల పర్యవేక్షణ దినోత్సవం లో వెల్లడి**

**సాగు నీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు.**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నీటిని వృధా చేస్తే...భవిష్యత్ తరాల కళ్ళల్లో నీటిని చూడవలసి వస్తుందని సాగు నీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణా రావు అన్నారు. ప్రపంచ జల పర్యవేక్షణ దినోత్సవం సందర్భం గా గురువారం ఉదయం విజయవాడ లోని రాష్ట్ర సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య కార్యాలయం నుంచి సమాజం లో నీటి సంరక్షణ ప్రాముఖ్యతను వివరిస్తూ పత్రికా ప్రకటన విడుదల చేసారు. ఇదే విషయమై అయన మాట్లాడుతూ 2003 నుంచి ప్రపంచ వ్యాప్తం గా ఇదే రోజున ప్రపంచంలో ఉన్న సమాజం లోని ప్రజలందరూ నదులు, వాగులు , చెరువులు , వంకలు తదితర నీటి వ్యవస్థలను పర్యవేక్షిస్తూ నీటి సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజలు అందరు నీరు అనేది సామజిక ఆస్తిగా భావించాలని ప్రపంచం లో ఎక్కడైనా అందుబాటులో వున్న నీటిలో 97 శాతం సముద్ర జలాలుగా ఉప్పుతో నిండి ఉంటుందని ఒక్క శాతం అంటార్కిటికా , హిమాలయాల వంటి మంచు వ్యవస్థలలో ఉంటుందని కేవలం రెండు శాతం మాత్రమే మానవుల వ్యక్తి గత అవసరానికి , వ్యవసాయానికి , పారిశ్రామిక రంగానికి అందుబాటులో ఉంటుందని, అందుబాటులో ఉన్న నీటిలో 70 శాతం వ్యవసాయానికి 22 శాతం పరిశ్రమలకు 8 శాతం వ్యక్తి గత అవసరాలకు వాడుకుంటున్నామని... ఉదాహరణకు కేజీ బియ్యం తయారుకావడానికి 3 వేల లీటర్లు నీరు అవసరం అని , కేజీ గోధుమలు తయారుకావడానికి 1500 లీటర్ల నీరు అవసరం అని, కేజీ మాంసం తయారు కావడానికి 10,000 లీటర్ల నీరు అవసరం అని కేజీ ఉక్కు తయారు కావడానికి 40,000 లీటర్ల నీరు అవసరం అని వివరించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయంలో ఇదే స్పూర్తి తో 2015 లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు భారత దేశం లో మొట్టమొదటి సారిగా “నీరు-ప్రగతి” కార్యక్రమాన్ని చేపట్టి నవ్యాంధ్రలోని 665 మండలాల్లో గ్రామాల వారీగా , మండలాల వారీగా , జిల్లాల వారీగా నీటి లభ్యత అవసరం, మిగులు , కొరత తదితర విషయాల మీద సమగ్ర సర్వేచేసి పుస్తక రూపంలో నీటి సంఘాల అధ్యక్షులకు, రైతులకు ఇవ్వటం జరిగిందని అప్పటి సర్వేలో రాష్ట్ర వ్యాప్తంగా నీటి అవసరం 2750 టీఎంసీలు అవసరం ఉండగా పైనుంచి వచ్చే నదులు , భూగర్భం, చెరువులలో 2235 టీఎంసీలు అందుబాటులో ఉండి, 515 టీఎంసీలు కొరత ఉందని తేలిందని, దీనిని అధికమించడానికి నీరు ప్రగతిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పదమూడు జిల్లాలో నీటి సంరక్షణ అవగాహనా సదస్సులు నిర్వహించి 2015 నుంచి 2019 వరకూ చిన్న నీటిపారుదల , గ్రామీణ అభివృద్ధి , అటవీశాఖల నుంచి 18,000 కోట్లు వెచ్చించి సమాజంలోని నీటి సంఘాల ప్రతినిధులను, రైతులను , ప్రజలను భాగస్వాములు చేసి చెరువుల పూడికతీత,పంటకుంటల నిర్మాణం, చెక్ డ్యామ్ ల నిర్మాణం , కాల్వల పూడికతీత , గొలుసుకట్టు చెరువుల నిర్మాణం తదితర జల సంరక్షణ చర్యలు చేపట్టడం వలన రాష్ట్ర వ్యాప్తం గా 98 కోట్ల ఘణపు మీటర్ల మట్టిని పూడికతీయటం వలన 90 టీఎంసీలు భూగర్భ జలాలుగా మార్చబడి 6.75 లక్షల ఎకరాల ఆయకట్టు అదనంగా రాష్ట్రవ్యాప్తం గా సాగులోకి వచ్చిందని వివరించారు. ప్రపంచ జల పర్యవేక్షణ దినోత్సవం సందర్భంగా సమాజంలోని జలవనరుల శాఖ ఇంజనీర్లు, నీటి సంఘాల ప్రతినిధులు, రైతులు అన్ని వర్గాల ప్రజలు నీటిని వృధా చేయకుండా చర్యలు తీసుకొని భావి తరాలకు కూడా నీటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## మైలవరం-నూజీవిడు రహదారి అభివృద్ధి పనులు ప్రారంభం

**కూటమి నాయకులతో కలసి అభివృద్ధి పనులు ప్రారంభించిన అక్కల గాంధీ**





**మైలవరం:సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మైలవరం పేరంటాలమ్మ గుడి వద్ద మైలవరం-నూజీవిడు ఆర్ అండ్ బి రహదారి అభివృద్ధి పనులను జనసేనపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మైలవరం నియోజకవర్గ ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ రావు(గాంధీ) స్థానిక కూటమి నాయకులతో కలిసి గురువారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.అనంతరం అక్కల గాంధీ మాట్లాడుతూ రహదారి అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు లేకపోయిన మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ చొరవ తీసుకొని సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసి గత ఐదేళ్లుగా ప్రజల ఇబ్బందులు,ఇక్కడి పరిస్థితులను తెలియజేసి మైలవరం నూజివీడు రహదారి పనులు ప్రారంభించేందుకు అనుమతులు తీసుకురావడం జరిగిందన్నారు.టెండర్లు పిలిపించడం, కాంట్రాక్టర్ ను నియమించడంతో మొదటి ఫేస్ కింద 5 కిలోమీటర్ల మేర పనులు ప్రారంభించడం జరిగిందనీ, ఈ పనుల నిమిత్తం రూ.6 కోట్ల రూపాయలు మంజూరు అయినట్లు వెల్లడించారు.రెండో పేజీలో విడతల వారీగా నూజివీడు వరకు రోడ్డు పూర్తి చేయడం జరుగుతుందని తెలియజేశారు. కొంతమంది అధికారులు కూటమి ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత తీసుకురావాలనుకున్నారని గాంధీ ఆరోపించారు.ఎన్ని కుట్రలు,కుతంత్రాలు పన్నినా వాటన్నిటిని అధిగమించి రోడ్డు నిర్మాణానికి అంకురార్పణ జరిగిందని పేర్కొన్నారు. చిల్లర రాజకీయాలకు తావివ్వని ఎమ్మెల్యే వసంత సంబంధిత ఆర్ అండ్ బి మంత్రికి,జిల్లాకలెక్టర్ కు విషయాన్ని వివరించి అధ్వానంగా ఉన్న రోడ్డు నిర్మాణానికి మార్గం సుగమం చేశారని తెలిపారు.గతంలో తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రోడ్డుపై బైఠాయించి ధర్నాలు చేశానని, నేడు అధికారపక్షంలో తన చేతులు మీదుగా పనులు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మైలవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ పొనకళ్ల నవ్యశ్రీ, పిఎసిఎస్ బ్యాంక్ చైర్మన్ లు పురమా సతీష్, వజ్రాల సురేష్ రెడ్డి,కరెడ్ల వెంకటనారాయణ, జనసేన పార్టీ మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య, మైలవరం గ్రామ సర్పంచ్ మంజు భార్గవి, జె.గోపాలస్వామి,పసుపులేటి శ్రీనివాసరావు,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పొట్లబత్తిని వెంకటేశ్వరరావు మైలవరం మండల కూటమి నాయకులు,కార్యకర్తలు ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

## సమగ్ర శిశు అభివృద్ధి పథకం ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవం



**పెడన, సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పెడన మండలం బల్లిపర్రు గ్రామం లో బుధవారం నాడు ఎనిమిదివ రాష్ట్రీయ పోషణ మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సమగ్ర శిశు అభివృద్ధి పథకం( ఐసిడిఎస్) బంటుమిల్లి ప్రాజెక్టు పరిధిలోఈ కార్యక్రమాలు ఈనెల 17 నుంచి ప్రారంభమాయ్యాయి. నెలరోజులుపాటు అంటే సెప్టెంబర్ 16 వరకు జరగనున్నాయి. ఈసందర్భంగా సంబంధిత శాఖ వారు అవగాహనా సదస్సులు ఏర్పాటు చేసి పోషణ తో పాటు చదువు వంటల్లో వాడే నూనె వినియోగం గురించి వివరిస్తున్నారు.ముఖ్యంగా చిన్నపిల్లల ఆహారపు అలవాట్లు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి చెపుతున్నారు.బల్లిపర్రు లో సూపర్ వైజర్ జి వెంకటేశ్వరమ్మ తో పాటు వైద్య ఆరోగ్య సిబ్బంది పలు విషయాల పై అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో డా. కె మీనా దేవి ఎ ఎన్ ఎమ్ పి ధనలక్ష్మి పి హెచ్ ఓ ఆరెపు హైమశ్రీ అంగన్వాడీ కార్యకర్తలు ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## ప్రతి సచివాలయంలో ఆర్ ఆర్ ఆర్ (రెడ్యూస్, రీ యూస్, రీసైకిల్)కేంద్రం ఏర్పాటు చేయాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్వచ్ఛోత్సవ, స్వచ్ఛత హి సేవ 2025 లో భాగం గా, ప్రతి సచివాలయంలో ఆర్ ఆర్ ఆర్ కేంద్రం ఏర్పాటు చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. గురువారం ఉదయం రాఘవయ్య పార్క్ వద్ద ఏర్పాటు చేసిన ఆర్ ఆర్ ఆర్ సెంటర్ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఇప్పటికే 64 వార్డుల్లో 64 మరియు 9 ప్రత్యేకమైన ఆర్ ఆర్ ఆర్ కేంద్రాలు ఉన్నాయని, ప్రస్తుతం ప్రతి సచివాలయంలో కూడా ఒక ఆర్ ఆర్ ఆర్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ప్రజలు ఆర్ ఆర్ ఆర్ కేంద్రం వద్దకు వచ్చి, వారికి అవసరం లేని స్టీల్ పాత్రలు, వస్త్రములు, పుస్తకాలు, కాగితాలు, చెప్పులు, షూలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఇతరత్రా సామాగ్రి ని ఈ ఆర్ ఆర్ ఆర్ కేంద్రాలలో అందించవచ్చని, వాటి ద్వారా వ్యర్థాలను రెడ్యూస్ అంటే తగ్గించడం, రియూస్ అంటే మళ్ళీ వాడటం, రీసైకిల్ అంటే పునరుద్ధరించే చర్యలు అధికారులు తీసుకుంటారని తెలిపారు. అక్కడ ప్రజలు అందిస్తున్న పుస్తకాలను చూసి వారిని ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నందుకు అభినందించారు, తమ తోటి వారికి కూడా ఈ కేంద్రాల గురించి తెలియపరచాలని కమిషనర్ కోరారు.ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే అర్జునరావు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఆడపడుచు మంత్రి సీతక్కకు...... తెలుగింటి ఆడపడుచులు చీర, సారెలు అందజేత



**విస్సన్నపేట సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి** స్థానిక మండలంలోని కలగర లక్ష్మీపురం గ్రామంలోని ఎన్ఆర్ఐ గిరి గృహంలో తెలుగింటి ఆడపడుచులు తెలంగాణ ఆడపడుచు మంత్రివర్యులు ధనసరి అనసూయ అలియాస్ సీతక్కకు పట్టుచీరసారేలను అందించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ తమ పుట్టింటి వాళ్లు ఆదరించినట్లుగా ప్రేమ ఆప్యాయతలు అనురాగం తదితరాలు ఉన్నాయని మరపురాని మధురమైన మరువలేని మహోన్నత తీపి గుర్తుగా ఆజన్మాంతం గుర్తుంచుకుంటారన్నారు. కార్యక్రమానంతరం టిడిపి నాయకులు డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు, ఎన్ఆర్ఐ వల్లభనేని గిరి బాబు, మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు కే రాజా, గరిమెళ్ళ భాస్కరరావు వల్లభనేని వెంకటేశ్వరరావు వేగి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ బాలసౌరి జన్మదినోత్సవ వేడుకలు



**పెడన సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పెడన పట్టణ జనసేన ఆధ్వర్యంలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి 58వ జన్మదినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తూ ప్రజా మన్ననలు పొందుతున్న బాలశౌరి మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు బందరు పోర్టు తో పాటు జాతీయ రహదారుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం వద్ద కృషి చేస్తూ కృష్ణాజిల్లా పరిసర ప్రాంతాల పారిశ్రామీకరణ దిశగా పయనిస్తున్న బాలశౌరికి భగవంతుడు ఆయురారోగ్యాలను అందించాలని కోరారుఈ కార్యక్రమంలో జనసేన కౌన్సిలర్ మట్టా శివ పావని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య చందన నారాయణరావు కమ్మగంటి వెంకటేశ్వరావు వీణం శ్రీనివాస్,బొడ్డు దీక్షానందుడు వెలికట్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యం కోసమే “ స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ “

**పిఠాపురం, సెప్టెంబర్ 18, ( వ్ర్తా ప్రభ ) :**“ స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ “ కార్యక్రమం,మహిళల ఆరోగ్యం కోసమని, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు యాళ్ళ వినయ్ అన్నారు. పట్టణంలోని స్థానిక మంగాయమ్మ రావు పేటలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం మహిళలకు వివిధ రకాల వైద్య సేవలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన మహోత్సవాలలో భాగంగా, వైద్య శిబిరం ద్వారా మహిళలకు 14 రకాల వైద్య సేవలు అందించి, క్యాన్సర్ స్క్రీనింగ్ వంటి పరీక్షలు కూడా చేశామన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు లావణ్య,తులసి,వరలక్ష్మీ, వార్డు కౌన్సిలర్ పావని,జనసేన నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.






# మఖానా, ఎండుద్రాక్ష కలిపి తీసుకుంటే ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో తెలుసా..?



తామర గింజలు, ఎండుద్రాక్షలను కలిపి తినడం వల్ల శరీరానికి విటమిన్ బి, ప్రోటీన్, ఫైబర్, కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, పొటాషియం, సహజ చక్కెర, భాస్వరం, అమైనో ఆమ్లాలు, రాగి, బోరాన్, యాంటీఆక్సిడెంట్లు లభిస్తాయి. మఖానా, ఎండుద్రాక్ష రెండూ పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. వీటిని కలిపి తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ రెండింటి కలయికతో కలిగే లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..తామర గింజలు, ఎండుద్రాక్షలను కలిపి తినడం వల్ల శరీరానికి విటమిన్ బి, ప్రోటీన్, ఫైబర్, కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, పొటాషియం, సహజ చక్కెర, భాస్వరం, అమైనో ఆమ్లాలు, రాగి, బోరాన్, యాంటీఆక్సిడెంట్లు లభిస్తాయి. మఖానా, ఎండుద్రాక్ష రెండూ పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. వీటిని కలిపి తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ రెండింటి కలయికతో కలిగే లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..ఎండుద్రాక్షలో సహజ చక్కెర ఉంటుంది. ఇది శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. తామర గింజలు శక్తిని నెమ్మదిగా విడుదల చేస్తాయి. మిమ్మల్ని ఎక్కువ కాలం చురుగ్గా ఉంచుతాయి. ఎండుద్రాక్షలో సహజ చక్కెర ఉంటుంది, ఇది శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. తామర గింజలు శక్తిని నెమ్మదిగా విడుదల చేస్తాయి, మిమ్మల్ని ఎక్కువ కాలం చురుగ్గా ఉంచుతాయి. శరీర శక్తిని పెంచుతుంది. కమలం గింజల్లో కాల్షియం, మెగ్నీషియం ఉంటాయి. ఇది ఎముకలను బలపరుస్తుంది. ఎండుద్రాక్షలో బోరాన్ ఉంటుంది. ఇది శరీరంలో కాల్షియం సరిగ్గా గ్రహించడంలో సహాయపడుతుంది. ఎముకలను బలోపేతం చేస్తుంది.కమలం గింజల్లో తక్కువ సోడియం, అధిక పొటాషియం ఉంటాయి. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. ఎండుద్రాక్షలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిని తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. మీ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.తామర గింజల్లో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మం వృద్ధాప్యాన్ని నెమ్మదిస్తాయి. ఎండుద్రాక్ష చర్మాన్ని నిర్విషీకరణ చేయడంలో సహాయపడుతుంది. అలాగే, వాటిలో ఉండే ఐరన్, ప్రోటీన్ జుట్టు పెరుగుదలను పెంచడంలో సహాయపడతాయి. ఆరోగ్యకరమైన చర్మం, జుట్టుకు తోడ్పడుతుంది.తామర గింజలు తక్కువ కేలరీలు కలిగి ఉంటాయి. ఎండుద్రాక్షలు సహజ చక్కెరతో సమృద్ధిగా ఉంటాయి. ఈ రెండింటినీ తీసుకోవడం ద్వారా ఆకలి నియంత్రణలో ఉంటుంది. శరీరానికి ఆరోగ్యకరమైన పోషణ లభిస్తుంది. ఇది బరువును నిర్వహించడంలో సహాయపడుతుంది.

# బ్లాక్ కాఫీ అతిగా తాగితే ఏమవుతుందో తెలుసా..?



అధిక కాఫీ వినియోగం మీ నిద్రను ప్రభావితం చేస్తుంది. ఎక్కువ కాఫీ తీసుకోవడం వల్ల మీ నిద్రకు భంగం కలుగుతుంది. నిద్రలేమితో అవస్థపడాల్సి వస్తుంది. పడుకునే కొన్ని గంటల ముందు కాఫీకి దూరంగా ఉండటం మంచిది. ఎక్కువగా బ్లాక్ కాఫీ తాగడం వల్ల ఒత్తిడి, ఆందోళనకు దారి తీస్తుంది. బ్లాక్ కాఫీ అతిగా తాగడం వల్ల మీ శరీరం నుంచి ఒత్తిడి హార్మోన్లు అధిక స్థాయిలో విడుదలవుతాయి. ఇది ఆందోళన, ఒత్తిడికి దారితీస్తుంది. అధిక స్థాయిలో కెఫిన్ తీసుకోవడం వల్ల చికాకు పెరుగుతుంది. బ్లాక్ కాఫీ ఎక్కువగా తాగే వారిలో పొట్టకు హాని కలిగిస్తుంది. బ్లాక్ కాఫీలో కెఫిన్, యాసిడ్ చాలా ఉన్నాయి. కాబట్టి అధిక వినియోగం మీ పొట్టలో ఆమ్లత్వాన్ని కలిగిస్తుంది. మీరు మలబద్ధకం, కడుపు నొప్పిని అనుభవించవచ్చు. మీ జీవనశైలిలో కాఫీని అధికంగా తీసుకుంటే, మీ రోజువారీ ఆహారం నుండి ఇనుము, కాల్షియం, జింక్ వంటి ఖనిజాలను గ్రహించడం శరీరానికి కష్టతరం చేస్తుంది. అయితే, రోజులో కెఫిన్‌ను 400 మిల్లీగ్రాములకు మించకుండా తీసుకుంటే ఎలాంటి హాని ఉండదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఇది దాదాపు 4 కప్పుల (960 మిల్లీగ్రాముల) కాఫీకి సమానం.

# ఈ కూరగాయతో ఆ సమస్యలన్నీ హాంఫట్.. వారానికి ఓ సారి తింటే నా సామిరంగా..



బీరకాయ చాలా మంది సాధారణంగా తినే కూరగాయ.. బీరకాయలో అనేక రకాల పోషకాలు ఉన్నాయి.. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. విటమిన్లు, ఖనిజాలు.. ఫైబర్ పుష్కలంగా ఉన్న బీరకాయను క్రమం తప్పకుండా తీసుకుంటే.. పలు సమస్యలను నివారించవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బీరకాయతో చేసిన వంటకాలను చాలా మంది ఇష్టంగా తింటారు.. బీరకాయ కూర, చట్నీతోపాటు పలు రకాల వంటకాలు తయారు చేసుకుంటారు. ఇతర కూరగాయలతో పోలిస్తే.. బీరకాయ మృదువుగా, సులభంగా కరుగుతుంది.. కావున.. దీన్ని వండడానికి ఎక్కువ శ్రమ పడాల్సిన అవసరం ఉండదు.. అంతేకాకుండా.. బీరకాయను ఇతర కూరలతో కలిపి కూడా సులభంగా వండుకుని తినవచ్చు..బీరకాయలో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. బీరకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ కె, ఫోలేట్, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి.. ఇవి శారీరక, మానసిక ఆరోగ్యానికి అవసరం.. అందుకే బీరకాయను తినాలని నిపుణులు సూచిస్తున్నారు.ముఖ్యంగా బీరకాయలోని ఔషధ గుణాల గురించి ఆయుర్వేదంలో కూడా ప్రస్తావించారు. ఇలా ఎన్నో పోషకాలున్న బీరకాయను క్రమం తప్పకుండా తినడం వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి.. పోషకాహార నిపుణులు ఏం చెబుతున్నారు..? వాటి వివరాలను తెలుసుకోండి..బీరకాయలో శరీరంలో ఇన్సులిన్ లాగా పనిచేసే కొన్ని సహజ పదార్థాలను కలిగి ఉంటుంది.. అందుకే ఇది డయాబెటిక్ రోగులకు కూడా చాలా ప్రయోజనకరంగా పరిగణిస్తారు. డయాబెటిస్ ఉన్నవారు ఈ బీరకాయను రాత్రి భోజనంలో తీసుకుంటే మంచిది.. ఉదయం నాటికి వారి రక్తంలో చక్కెర పూర్తిగా నియంత్రణలో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.బీరకాయ జీర్ణక్రియను మెరుగుపరిచే, రక్తాన్ని శుద్ధి చేసే కూరగాయ. ఇది మలబద్ధకం, గ్యాస్ట్రిటిస్, అజీర్ణం వంటి కడుపు సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది.కడుపు సమస్యలు ఉన్నవారికి బీరకాయ చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. దీని వినియోగం శరీరాన్ని లోపలి నుండి శుభ్రపరుస్తుంది. జీవక్రియను మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా.. ప్రేగులను శుభ్రం చేస్తుంది.బీరకాయను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మ పరిస్థితి మెరుగుపడుతుంది. మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం లభిస్తుంది. దీనిని జుట్టు, చర్మ సంరక్షణ కోసం కూడా ఉపయోగిస్తారు.బీరకాయలో కేలరీలు తక్కువగా ఉంటాయి..

# టీడీపీ హయాంలోనే వైద్య విద్య పురోగతి

**28 మెడికల్ కాలేజీలు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు స్థాపించిన ఘనత చంద్రబాబుది**

**మెడికల్ కాలేజీలకు వైసీపీ పైసా ఖర్చు చేయలేదు**

**తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ఘాటు విమర్శ**



**అమరావతి సెప్టెంబర్ 18:(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్ర రాష్ట్రంలో మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వ నిధులు పైసా కూడ ఖర్చు చేయని జగన్ నేడు మెడికల్ కాలేజీల సందర్శన చేస్తానంటం సిగ్గుచేటని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ వైసిపిపై తీవ్రంగా మండిపడ్డారు. అమరావతిలో గురువారం పాతర్ల విలేకరులతో మాట్లాడుతూ..., కేంద్ర ప్రభుత్వ నిధులతోనే నడిచే 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 50% ఎంబీబీఎస్ సీట్లను ప్రైవేటీకరించిన దౌర్భాగ్యం జగన్ ది అయితే. 26 మెడికల్ కాలేజీలు స్థాపించిన ఘనత చంద్రన్నది అన్నారు. ఎన్టీఆర్, నిమ్స్, స్విమ్స్, ఎయిమ్స్ బర్ట్, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ, జీనోమ్ వ్యాలీ, మెడిటెక్ సిటీ స్థాపించింది టీడీపీ నేనని గుర్తుచేశారు. కేంద్ర సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ రిపోర్టు ప్రకారం 2021 కరోనాలో ఏపీలో లక్ష మరణాలు, జె బ్రాండ్ మద్యంతో కిడ్నీ, లివర్ లాంటి జబ్బులతో 35 లక్షల మంది ఆరోగ్యాలు గుల్ల చేసిన నీచ చరిత్ర వైసిపి దని, హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే చంద్రన్న సంకల్పం అని అన్నారు. మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రాష్ట్ర నిధుల నుండి పైసా కూడా ఖర్చు పెట్టని జగన్ 5 ఏళ్ల జగన్ పాలనలో మెడికల్ కాలేజీల నిర్మాణాలకు కాంట్రాక్టు చెల్లించినది రూ.1451 కోట్లు ఈ రూ.1451 కోట్లలలో కేంద్రం ఇచ్చిన విధులు 975 పీజీ మెడికల్ సీట్ల నిధులు మళ్లింపు రూ.476 కోట్లు 1451 మెడికల్ కాలేజీల నిర్మాణాలకు అవసరమయ్యే నిధుల మొత్తం రూ.8.480కోట్లు పీజీ మెడికల్ సీట్లకు అవసరమైన వసతుల నిర్మాణాలకు కేంద్రం ఇచ్చిన నిధులు రూ.700 కోట్లు దారి మళ్లింపు ఈ రూ.700 కోట్లు పేజీ మెడికల్ సీట్ల కొరకు ఖర్చు చేయలేదు. దీనివల్ల స్పెషలిస్టు డాక్టర్లకు అన్యాయం చేశారు. పై వాస్తవాల ప్రకారం రాష్ట్ర నిధుల నుండి 17 మెడినల్ కాలేజీల నిర్మాణాలకు జగన్ ఒక్క పైసా కూడ ఖర్చు చేయలేదు. ఖర్చు చేసిన రూ.1451 మొత్తం కూడా కేంద్ర ప్రభుత్వ నిధులే. 17 కాలేజీలు నిర్మించాననే జగన్ ప్రచారం పచ్చి అబద్ధం. 5 ఏళ్లలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రాష్ట్ర నిధుల నుండి ఒక్క పైసా కూడా ఎందుకు ఇవ్వలేదు? మెడికల్ కాలేజీలకు ఇస్తే సంక్షేమ పథకాలకు కోత పెట్టాల్సి వస్తుందనే కదా? 5 ఏళ్ల లో మెడికల్ కాలేజీలకు ఒక్క పైసా కూడా ఖర్చు చేయని జగన్ రాబోయే రెండు డాలర్లు ఇంకా అవసరమైన రూ7,వేల కోట్లు ఖర్చు చేయమని చంద్రబాబును ఎందుకు బదనాం చేస్తున్నారని ఆయన విమర్శించారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను దెబ్బ తీయాలనే కుట్ర వైసిపిది కాదా? కేంద్రం ఇచ్చిన పీజీ మెడికల్ సీట్ల నిధుల్ని డైవర్ట్ చేసి పీజీ సీట్లు పోగొట్టి సూపర్ స్పెషాలిటీ వైద్య విద్యకు ద్రోహం చేసింది జగన్ కాదా? ప్రభుత్వ మెడికల్ సీట్లును ప్రైవేటీకరించింది జగన్ కదా? జగన్ సీఎం కాకముందు ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో సెల్ఫ్ ఫైనాన్స్ ఎన్ఆర్ఐ కోటా లేదా? అని ఆయన ప్రశ్నించారు. మెడికల్ సీట్లు పొందిన విద్యార్థి చంద్రబాబు ప్రభుత్వంలో 15 వేల రూపాయల ఫీజు చెల్లిస్తే సరిపోయేది జగన్ జీవో 107108133 విడుదల చేసి వీటి ద్వారా 30% సెల్ఫ్ ఫైనాన్స్ 15% ఎన్నారై కోటగా రిజర్వు చేశారని ఆయన విమర్శించారు. సెల్ఫ్ ఫైనాన్స్ ఎంబిబిఎస్ సీటుకు 12 లక్షలు ఎన్ఆర్ఐ సీటుకు 20 లక్షలు ఫీజు నిర్ణయించారని, అంటే కన్వీనర్ కోటాలో ఉన్న సీట్లు 50% ఎంబిబిఎస్ సీట్లను ప్రైవేటుకరించింది జగనే అని అన్నారు. చంద్రబాబు కొత్తగా చేసిన ప్రైవేట్ కన్నా ఏమీ లేదని ఆయన తేల్చి చెప్పారు. చంద్రబాబు ఎన్టీఆర్ పాలనలో స్థాపించింది 28 మెడికల్ కాలేజీలు. 1995-2004 మధ్య ఉమ్మడి రాష్ట్రంలో జిల్లాకు మెడికల్ కాలేజీ 19 చొప్పున స్థాపించారని 2014-2019 మధ్యాహ్నం 8 మెడికల్ కాలేజీలు స్థాపించారని, ఎన్టీఆర్ చంద్రబాబు పాలల్లో 6 మెడికల్ కాలేజీ స్థాపించారాణి, నిమ్స్, సిమ్స్, ఎయిమ్స్, బర్డ్, టాటా క్యాన్సర్ ఇన్స్టిట్యూట్, అరవిందా ఐ హాస్పిటల్స్, బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ లాంటి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలు స్థాపించారని అన్నారు. ఐదేళ్ల జగన్ ప్రభుత్వంలో స్కూల్ వాటర్ పైప్ లైన్ కూడా వేయకుండా మంచినీటి ఇవ్వకుండా అనేక ఇబ్బందులు పెట్టి వేధించారని, చంద్రబాబు పాలనలో 1150 పీహెచ్సీలను ఆధునీకరణ చేశారని, ట్రైబల్ ఏరియాల్లో 24 గంటలు పనిచేసే 153 పీహెచ్సీ ఏర్పాటు తోపాటు పీడర్ అంబులెన్స్ లను ఏర్పాటు చేశారని అన్నారు. చంద్రబాబు స్థాపించిన జీనోమ్ వ్యాలీలో కరోనా వ్యాక్సిన్ తయారయిందని విశాఖలో మెడ్ సిటీ ప్రారంభించబడిందని ఆయన తెలిపారు. హెల్తీ ,వెల్తీ, హ్యాపీ, ఏపీ కోసం చంద్రబాబు ఏడాది బడ్జెట్ లో 19 వేల కోట్లు కేటాయించారని ఇది ఒక రికార్డ్ కేటాయింపు అని ఆయన తెలిపారు. చంద్రబాబు ఒక్క మెడికల్ కాలేజీ కూడా స్థాపించలేదని జగన్ ముఠా చేసే విష ప్రచారమని ఆయన కొట్టి పారేశారు. అరకొర వసతులతోనే 5 కాలేజీలు ప్రారంభించిన జగన్ 2023-24లో ప్రారంభించిన 5 మెడికల్ కాలేజీలు పూర్తిస్థాయి సౌకర్యాలు ఏర్పాటుకు అవసరమైన నిధులు 2.523 కోట్లు, జగన్ ఖర్చు చేసిన 631 కోట్లు కూడా కేంద్రంలో నిధులే తప్ప, ఈ 5 కాలేజీలు పూర్తి కావాలంటే కూటమి ప్రభుత్వం ఇంకా రూ 1. 935 కోట్లు ఖర్చు చేయాల్సి ఉందన్నారు. అరకొర వసతులతో 5 కాలేజీ ప్రారంభించి 17 కాలేజీలు స్థాపించానని జగన్ డబ్బా కొట్టుకోవడం ప్రజల్ని మోసం చేయడమేనని ఆయన తీవ్రంగా విమర్శించారు. కరోనా సమయంలో ప్రజల ఆరోగ్యాన్ని విధ్వంసం చేసిన జగన్, పారాసిటమాల్ బ్లీచింగ్ పౌడర్ తో కోవిడ్ కట్టడి చేయవచ్చునంటూ వైద్యులు చెప్పిన నిర్లక్ష్యం చేశారని కొవిడ్ లోను మద్యం షాపుల నడిపి ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడారని, కరోనా అతిగా ప్రబలడానికి దారితీసిందని ఆయన విమర్శించారు. కరోనాలో 50వేల మందే చనిపోయారని జగన్ అబద్దపు లెక్కలు చెప్పారని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టం సిఆర్ఎస్ ప్రకారము 2021లో ఏపీలో కరోనా వల్ల లక్షమంది చనిపోయారని ప్రకటించిందని ఆయన తెలిపారు. జగన్ నిర్లక్ష్య పాలన వల్ల ఆక్సిజన్ సకాలంలో సరఫరా చేయనందుకు తిరుపతి రుయా ఆస్పటల్ తో పాటు ఎందరో కరోనాకు బలైపోయారని ఆయన విమర్శించారు. జగన్ కమిషన్ల కోసం విషపూరిత మద్యం అమ్మకాల వల్ల రాష్ట్రంలో 30 వేల మంది చనిపోయి వారి భార్యల మాంగల్యాలు మంట కలిశాయని, 35 లక్షల మంది అనారోగ్యం పాలయ్యారని ఆయన మండిపడ్డారు. పాడేరు కాలేజీకి నిధులు పూర్తిగా కేంద్రం ఇస్తున్నందున కూటమి ప్రభుత్వ అండర్ టేకింగ్ తో దానికి అనుమతిచ్చారని, 150 సీట్లకు బదులుగా 50 సీట్లకే అనుమతి ఇచ్చారని ఆయన తెలిపారు. జూన్ 2024లో ఎన్ఎంసీ ఇన్స్పెక్షన్ రిపోర్టు ప్రకారము పులివెందల కాలేజీకి హాస్పటల్ నిర్మాణం పూర్తికాలేదని, సిబ్బంది నిమకం కూడా 50% జరిగిందని ఆయన తెలిపారు. 2022 గైడెన్స్ ప్రకారం ఐదు మెడికల్ కాలేజీల్లో నిర్మాణాలు 33% పూర్తి అయినా కూడా ఎన్ఎంసి 2023-24 లో కాలేజీల ప్రారంభానికి అనుమతించిందని ఆయన తెలిపారు. ఐదేళ్ల పాలనల్లో జగన్ ఐదు మెడికల్ కాలేజీలకు రాష్ట్ర బడ్జెట్ నుండి జగన్ ఒక పైసా కూడా ఖర్చు చేయలేదని ఆయన ఎద్దేవా చేశారు. 50% ఎంబిబిఎస్ సీట్లను జగన్ ప్రైవేటు కరించారని పాతర్ల రమేష్ వైసీపీ పై తీవ్రంగా విమర్శించారు.

# అక్రమ విద్యుత్ సర్వీసులపై విచారణకు ఆదేశాలు.

**సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదుతో**

**అక్రమ విద్యుత్ మంజూరులో తోట్లవల్లూరు ఏఈపై ఇంధనశాఖ విచారణకు ఆదేశాలు.**

**తోట్లవల్లూరు ఏఈపై విచారణకు ఆదేశించిన ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి కె. విజయానంద్**

**అవనిగడ్డ: సెప్టెంబర్ 18(వార్తాప్రభ ప్రతినిధి)**కృష్ణాజిల్లా తోట్లవల్లూరు మండలం దేవరపల్లి గ్రామంలో అక్రమంగా విద్యుత్ సర్వీసులు మంజూరైన అంశంపై ఇంధనశాఖ జోక్యం చేసుకుంది.దేవరపల్లి గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ సర్వీసు నం. 6711306000471 మంజూరు చేసినట్లు, అలాగే కేటగిరి-1లో గల సర్వీసు నం. 67113060000275 నుండి డైరీ ఫారంకు అనధికారికంగా విద్యుత్ వినియోగానికి అనుమతించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తోట్లవల్లూరు సెక్షన్ ఎ.పి.సి.పి.డి.సి.ఎల్. అసిస్టెంట్ ఇంజనీరు బొందలపాటి దేవదాస్‌పై జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ (విజిలెన్స్), ఎ.పి.ట్రాన్స్కో విచారణ జరపాలని ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి కె. విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు.ఈ ఆదేశాలు ఉయ్యూరుకు చెందిన సామాజిక కార్యకర్త జంపన శ్రీనివాసగౌడ్ 13-08-2025న చేసిన ఫిర్యాదు ఆధారంగా వెలువడ్డాయి.దేవరపల్లి గ్రామానికి చెందిన షెడ్యూల్డ్ కులానికి చెందిన దళిత మహిళ కె. ఉమామహేశ్వరమ్మ ఇంటికి "జగజ్జీవన్ జ్యోతి పథకం" ద్వారా మంజూరైన సర్వీసు ను స్థానిక రెడ్డిబత్తుల శ్రీనివాసరెడ్డి, తండ్రి నాగిరెడ్డి అనధికారికంగా వినియోగించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై ఎ.పి.టి.ఎస్. విజయవాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ విచారణ జరిపినప్పటికీ జరిమానా విధించలేదని తెలుస్తోంది.అలాగే కేటగిరి-1 కింద గల విద్యుత్ సర్వీసును గత 15 ఏళ్లుగా రహదారి అవతల ఉన్న డైరీ ఫారంకు అనధికారికంగా వినియోగించిన ఘటనలో కూడా, 10-04-2025న ఆ సర్వీసు తొలగించినప్పటికీ సంబంధిత అధికారులు జరిమానా విధించలేదని ఆరోపణలు ఉన్నాయి.ఈ అన్ని అంశాలపై తోట్లవల్లూరు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీరు అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు రావడంతో, ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి విచారణకు ఆదేశించినట్లు సమాచారాన్ని యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఆర్టిఐ రాష్ట్ర కో కన్వీనర్ జంపాన శ్రీనివాస్ గౌడ్ మీడియాకు వెల్లడించారు.

# దసరా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే సుజనా చౌదరి

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇంద్రకీలాద్రి పై ఈ నెల 22 వ తేదీ నుంచి ప్రారంభం కానున్న దసరా మహోత్సవాల ఏర్పాట్లను విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి గురువారం పరిశీలించారు. ఇంద్రకీలాద్రి నుంచి కాలి నడకన క్యూలైన్ల వ్యవస్థను ఈ ఓ శీనా నాయక్ మరియు కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే సుజనా చౌదరి స్వయంగా పనులను పర్యవేక్షించారు. దుర్గగుడి ఘాట్ రోడ్డు, రథం సెంటర్, కెనాల్ రోడ్డు తదితర ఏరియాలను కాలినడకన వెళ్లి పరిశీలించారు.క్యూలైన్లలో సైతం నడిచి పరిశీలించారు.. భక్తులకు సంతృప్తికరమైన దర్శనం కల్పించడమే లక్ష్యంగా అధికారులందరూ పనిచేయాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని సుజనా చౌదరి ఆదేశించారు.

పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఈ ఓ శీనా నాయక్ కు ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే సుజనా దుర్గమ్మ వారిని దర్శించుకున్నారు.

ఈ ఓ శీనా నాయక్ ఆలయ అధికారులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు.అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వదించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు..

**మరింత ఘనంగా నిర్వహిస్తాం**

**ఎమ్మెల్యే సుజనా చౌదరి** గత ఏడాది కన్నా ఘనంగా దసరా ఉత్సవాలను నిర్వహిస్తామని ఎమ్మెల్యే సుజనా తెలిపారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని ఎమ్మెల్యేలు గద్దె రామ్మోనరావు, బోండా ఉమా మహేశ్వరరావు , కూటమి నేతలందరి సమన్వయంతో



సమిష్టిగా దసరా ఉత్సవాలను విజయవంతం చేస్తామన్నారు. గతం లో ఎదురైన సమస్యలను అధిగమించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హొల్డింగ్ ఏరియాల ఏర్పాటు ట్రాఫిక్ నియంత్రణ , భక్తుల పార్కింగ్ కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. దసరా ఉత్సవాలతో పాటు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్ ను కూడా అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు. సుజనా వెంట ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ , ఆర్య వైశ్య మహా సభ గౌరవాధ్యక్షుడు



పెనుగొండ సుబ్బారాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎన్ బేగ్,జనసేన పార్టీ ఆంధ్రా జోన్ కన్వీనర్ బాడిత శంకర్, జనసేన పార్టీ ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ తిరుపతి సురేష్ , కూటమి నేతలు తిరుపతి అనూష, పైలా సురేష్, అవ్వారు బుల్లబ్బాయి, పచ్చి పులుసు శివప్రసాద్, రెడ్డిపల్లి రాజు, మంగళపురి మహేష్ అజీజ్,బ్రహ్మారెడ్డి, దొడ్ల రాజా, సత్యసాయి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాపాయంలో ఉన్నవారికి మీరిచ్చే రక్తం ప్రాణాన్ని నిలబెడుతుంది - కొల్లి నాగేశ్వరరావు

**మైలవరం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో రక్తదాన శిబిరం**
**రక్తదానం చేసిన విద్యార్థులు,కూటమి నేతలు**





**మైలవరం:సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రాణాపాయంలో ఉన్నవారికి మీరిచ్చే రక్తం ప్రాణాన్ని నిలబెడుతుందని,రక్తదానం ప్రాణదానంతో సమానమని, బ్లడ్ డొనేషన్‌పై అపోహలు పడొద్దని మైలవరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర టీచర్ సెల్ అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు అన్నారు.భారతప్రధాని నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా సేవ పక్వాడా కార్యక్రమంలో భాగంగా మైలవరం పట్టణంలోని డా.లకిరెడ్డి హనిమి రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ,రెడ్ రిబ్బన్ క్లబ్ మరియు యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్స్ డాక్టర్ వి.ఫణి కుమార్ బృందం వారిసే కొల్లి నాగేశ్వరరావు పర్యవేక్షణ లో బీజేపీ జి.కొండూరు మండల అధ్యక్షులు చల్లా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో డిగ్రీ కళాశాల విద్యార్థులతో పాటు మైలవరం రెజొనెన్స్ అకాడమీ విద్యార్థులు,కూటమి నాయకులు పాల్గొని రక్తదానం చేశారు.ఈ సందర్భంగా కొల్లి నాగేశ్వర రావు మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు రక్తదానం చేయవచ్చు అన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గం ఇంచార్జ్ అక్కల గాంధీ , మైలవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొనకల్ల.నవ్య శ్రీ , డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇల్ల రవి,ఏ ఎం సి డైరెక్టర్ పి. వెంకటేశ్వరరావు ,టీడీపీ జి.కొండూరు మండల అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు, టీడీపీ మైలవరం మండల అధ్యక్షులు జె.గోపాలస్వామి , బీజేపీ మైలవరం మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు , ఏఎంసి మాజీ చైర్మన్ వుయ్యూరు నరసింహారావు, టీడీపీ జి.కొండూరు మండల మాజీ అధ్యక్ష, కార్యదర్శులు పజ్జూరు రవికుమార్ (వెంకయ్య ), లంక రామకృష్ణ ,మైలవరం తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ ,బీజేపీ నాయకులు తోట నాగేశ్వరరావు,టీ నాగిరెడ్డి, ఎన్డీఏ సభ్యులు, నాయకులు

## హెల్దీ వెల్తి హ్యాపీ మన ప్రభుత్వం నినాదం

**మండల వైద్యాధికారి కే శ్రీనివాసరావు**



**విశ్వన్నపేట, సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మహిళ ఆరోగ్యమే కుటుంబానికి బలమైన పునాది అని ప్రతి కుటుంబానికి 25 లక్షల రూపాయల ఆరోగ్య భీమా ప్రజారోగ్యంపై మన ప్రభుత్వం చేస్తున్న వ్యయం 20 కోట్లు పైగా ఉన్నదని ఇది ఆనందదాయకమని మండల వైద్యాధికారి కే శ్రీనివాసరావు అన్నారు. కొండపర్వ గ్రామంలో జరిగిన స్వస్థనారి స్వశక్తి పరివారం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆరోగ్య విషయంలో ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని ప్రజా ఆరోగ్యానికి ఎన్డీఏ ప్రభుత్వం అత్యధిక ప్రధాన తీస్తుందని ఆయన చెప్పారు. పేదల అభ్యున్నతికి మహిళల ఆరోగ్యంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాయని మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన ఉత్సవ మహోత్సవ కార్యక్రమాలలో భాగంగా బుధవారం కలగర గ్రామంలో ఎన్ఆర్ఐ వల్లభనేని గిరి సహాయ సహకారాలతో ప్రారంభించమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొట్టి పూళ్ల రమేష్ బాబు మండల టిడిపి మాజీ అధ్యక్షులు మట్టా వేణుగోపాలరావు, గ్రామ పెద్దలు, అంగనవాడి మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**హసనాపురంలో అలుముకున్న విషాదఛాయలు**



**అనుమసముద్రంపేట సెప్టెంబరు 18 (వార్తాప్రభ)** ఏఎస్పేట మండలం పసునాపురం గ్రామానికి చెందిన అబ్బూరి వెంకటరావు(28) అనే యువకుడు నెల్లూరులో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది 16వ తేదీ మంగళవారం సుమారు మధ్యాహ్నం మూడు నాలుగు గంటల సమయంలో నెల్లూరులోని మేడి కవర్ హాస్పిటల్స్ సమీపంలో రోడ్డు దాటుతూ గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది ఈ మేరకు బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి హసనాపురం గ్రామానికి చెందిన అబ్బూరి వెంకటరావు అనే యువకుడు అనంతపురం జిల్లా తాటిపర్తి లో ఓ హైవే లోపనుల వద్ద సివిల్ ఇంజనీర్ గా పని చేస్తున్నట్లు తెలిపారు అయితే 16వ తేదీ స్వగ్రామమైన హసనాపురం గ్రామానికి వచ్చి నెల్లూరుకు వెళ్లినట్లు తెలిపారు నెల్లూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో అబ్బూరు వెంకటరావు మృతి చెందడం పై స్వగ్రామమైన హసనాపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి ఈ మేరకు బుధవారం నెల్లూరులో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు మృతదేహాన్ని అప్పగించారు బుధవారం హసనాపురం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు ఓకే కుమారుడు కావడంతో తల్లిదండ్రులు బంధువులు విలపించారు మృతు డు అబ్బూరి వెంకట రావు గ్రామంలో అందరితో కలిసి ఉండేవాడని ప్రమాదంలో మృతి చెందడం పై గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# మానవత ఆధ్వర్యంలో ఆశాజ్యోతి కి 11,000 ఆర్థిక సహాయం అందించిన శివ పార్వతీ



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 18(వార్తాప్రభ)**దాతలు, దానశీలురు పేదవానికి ఎంత సహాయం చేసినా తక్కువేనని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు అన్నారు. గురువారం హనుమాన్ జంక్షన్ ఏలూరు రోడ్ లోని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యవర్గ సభ్యులు ఉడత కృష్ణమోహన్ జ్ఞాపకార్థం భార్య శివపార్వతి ఆశాజ్యోతి దివ్యాంగుల పాఠశాలకు అన్నప్రసాద వితరణకై 11,000 /- వేల రూపాయలు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కన్వీనర్ ఘంటా సత్యన్నారాయణ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా మారుబోయిన మాట్లాడుతూ పేదరికాన్ని రూపుమాపేందుకు మనకు ఉన్నదానితో కొంత సేవాకార్యక్రమాలకు వినియోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఘంటా ఇందిరా దేవి,పాబోలు గణేష్ బాబు, కొట్నాని రామచంద్రరావు , జన్యావుల వీర వెంకట సత్యనారాయణ, కూరెళ్ల సుబ్బాచారి ,పి వి చలం, చక్కా సుబ్బారావు, కన్నికంటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# కొంకేపూడి లో మనడబ్బు మనలెక్కలు.

**కొత్త యాప్ పై అవగాహనా ర్యాలీ**



**పెడన సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** డ్వాక్రా సంఘాల నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టడమే కాకుండా మహిళలు తమకాళ్ల పై తాము నిలబడే విధంగా చేయడానికి సిద్ధంగా ఉందని జడ్పీటీసీ అర్జా వెంకట నగేష్ అన్నారు. మన డబ్బు మన లెక్కలు అనే కార్యక్రమం పై బుధవారం నాడు పెడన మండలం కొంకేపూడి గ్రామంలో డ్వాక్రా మహిళలకు కొత్తగా రూపొందించిన యాప్ పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. జడ్పిటిసి అర్జా వెంకట నగేష్ డ్వాక్రా మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ అధ్యక్షుడు కట్టా నాగరాజుమాజీ ఎంపీటీసీ పోలగని రాంబాబు మండల సమాఖ్య అధ్యక్షురాలు అర్జా నాగలక్ష్మి ఎ పి ఎం శ్రీదేవి సీసీ లు కుంచె వెంకటేశ్వర్లు సుజాత తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ పర్యవేక్షణలో మేఘా వైద్య శిభిరం



**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 18(వార్తాప్రభ)** హనుమాన్ జంక్షన్ ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లో గురువారం ఉచిత మేఘా వైద్య శిభిరం నిర్వహించారు. హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్, మెడివ్యాలి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ఎం డి పంచకర్ల చక్రవర్తి పర్యవేక్షణలో హనుమాన్ జంక్షన్ మెడివ్యాలి డాక్టర్ల బృందం డాక్టర్ పంచకర్ల సుధా, డాక్టర్ స్పందన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిభిరం లో 150 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా హనుమాన్ జంక్షన్ మేనేజర్ డాక్టర్ పి వి మల్లిఖార్జున రావు, టి. శ్యామ్ ప్రసాద్, రూప్ల నాయక్, లయన్ క్లబ్ సెక్రెటరీ మాకినేని శ్రీనివాసరావు, ట్రజరర్ అక్కినేని రాఘవేంద్రరావు, నందిగ%శీ% స్వామి, అక్కినేని ఫణీంద్ర, మత్తి సాంబశివరావు, బోయపాటి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# వగ్గంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో బోయిళ్ల కు ఘన సన్మానం



**కనిగిరి సెప్టెంబర్ 18 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం వగ్గంపల్లి గ్రామంలో గురువారం ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడా పోటీల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎస్ పురం సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బోయిళ్ళ నారాయణరెడ్డిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వగ్గంపల్లి గ్రామ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి ఘనంగా దృశ్యాలవతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వగ్గంపల్లి గ్రామ సర్పంచ్ దేవన బోయిన సుబ్బయ్య, ప్రధానోపాధ్యాయులు వలివర్తి వెంకట నరసరాజు, కనిగిరి ఏఎంసీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులు కొండిశెట్టి వెంకటరమణయ్య, టిడిపి నాయకులు తడికమళ్ళ సుబ్బారావు, మెడ బలమి వెంకట్రావు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎయిడ్స్ డ్రగ్స్ పై అవగాహన సదస్సు




**పెడన సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గతంలో ప్రజలను భయ భ్రాంతులకు గురి చేసిన ఎయిడ్స్ పై అప్రమత్తంగా ఉండాలని పలువురు సూచించారు. పెడన నియోజకవర్గం గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామంలో బుధవారం నాడు పాఠశాల విద్యార్థులకు ఎయిడ్స్ డ్రగ్స్ పై ఏపీ ఎయిడ్స్ కంట్రోల్ వారి సహకారంతో అవగాహన నిర్వహించారు. జాతీయ యువజనోత్సవ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఎట్టి పరిస్థితుల్లోనూ గతాన్ని మరువద్దని చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ తాయారు అన్నారు. ఈకార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా దసరా నవరాత్రులు...



**గుడ్లవల్లేరు:సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండలంలోని వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో దసరా నవరాత్రుల వేడుకల్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని ఆ దేవస్థాన చైర్మన్ ఈడె వెంకట విష్ణు మోహనరావు(మోహన్) అన్నారు. గురువారం దేవస్థాన మీటింగ్ హాల్‌లో జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశమునకు ధర్మకర్తల మండలి సభ్యులు తూము రాజ్యలక్ష్మి, గుడ్లవల్లేటి వాణి, ముంగం ఆంజనేయులు, కళ్ళేపల్లి సుగుణ శేఖర్, మన్నెం వీర నాగేంద్రరావు, వడ్లమూడి రవీంద్రబాబు, పెద్దిబోయిన శ్యామలా దేవి, నూతలపాటి లక్ష్మీ పావని మరియు ఎక్స్%-% అఫీషియో మెంబర్ రుద్రపాక శర్చద్ర శివ సంతోష్ శర్మ హాజరయ్యారు. సమావేశంలో ఈ నెల 22వ తేదీ నుండి జరిగే దసరా మహోత్సవాల జరపవలసిన ఏర్పాట్లు గురించి ఈఓ ఆకుల కొండలరావు మాట్లాడారు. ప్రభుత్వ అధికారులు, రాజకీయ ప్రముఖులను ఆహ్వానించుట గురించి చర్చించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యములు కలుగకుండా ఏర్పాట్లు చేయుట గురించి చర్చించుట జరిగినది.

# ప్రపంచంలోనే గొప్ప వృతి ఉపాధ్యాయ వృత్తి

**శాసనసభ్యులు అరికెపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ)** :మియాపూర్ డివిజన్ పరిధిలోని జయప్రకాష్ నారాయణ్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో ఉపాధ్యాయుల దినోత్సవం ను పురస్కరి ంచుకుని జరిగిన గురుపూజోత్సవం కార్యక్రమంలో మండల విద్యాధి కారి (ఏం.ఈ.ఓ) వెంకటయ్య ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,మరియు శేరిలింగంపల్లి మండల ప్రభుత్వ ఉపాధ్యాయులతో కలిసి పాల్గొన్న జ్యోతి ప్రజ్వలన చేసి,ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రపంచంలోనే గొప్ప వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని,గురుపూజోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి లోని ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం చాలా సంతోషంగా ఉంది అని,నవ సమాజ నిర్దేశకులు గురువులను సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.తల్లిదండ్రుల తర్వాత మనం ఎక్కువగా నేర్చుకునేది గురువుల నుండి అని,మన జీవన ప్రయాణానికి దిశానిర్దేశం చేసి గురువులు సమాజ నిర్మాణానికి శిల్పులని అన్నారు.మీ ప్రేరణాత్మక సేవ దృక్పథం ప్రజల పట్ల చూపుతున్న కృతనిశ్చయం, గురువుల త్యాగమయమైన ఆత్మను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గురుపూజోత్సవం రోజున ప్రతి గురువుకి కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని పిఏసీ చైర్మన్ గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు,ఉపాధ్యాయురాలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు సర్క్యులర్ కు వ్యతిరేకంగా న్యాయవాదులు కోర్టులకు గైర్హాజర్




**విజయవాడ,సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారు ఇచ్చిన ఉత్తర్వు 10/25 తేదీ 27.7.2025 కు వ్యతిరేకంగా కృష్ణాజిల్లా ఫెడరేషన్ అధ్యక్షులు ఏకే భాషా పిలుపు మేరకు కృష్ణా జిల్లాలోని ఉన్నటువంటి అన్ని భారీ అసోసియేషన్ న్యాయవాదులు గురువారం కోర్టు విధులను బహిష్కరిస్తూ బాయ్ కాట్ ను నిర్వహించారు. ఇంతకుముందు బార్ అసోసియేషన్ మెంబర్స్ న్యాయవాదులు ఎవరైనా మరణిస్తే వారిని గుర్తు చేసుకుంటూ బార్ అసోసియేషన్ సభ్యులందరూ ఆ బార్ లోని ఉన్నత కోర్టులో జడ్జి గారి సమక్షంలో పదిన్నర గంటల నుండి 12 గంటల వరకు రెఫరెన్స్ నిర్వహించుకుంటూ ఆ మరణించిన న్యాయవాదిని గౌరవప్రదంగా మరొకసారి స్మరించుకుని నివాళులు అర్పించేవారు. కానీ ఇప్పుడు హైకోర్టు వారు జారీ చేసిన 10/25 సర్క్యులర్ లో సాయంత్రం నాలుగున్నర గంటలకు రిఫరెన్స్ నిర్వహించుకోమని జారీ చేశారు. కానీ సాయంత్రం వేళలో న్యాయవాదులు ఎవరు అందుబాటులో ఉండరు. కోర్టులో కూడా కేసు విచారణ సమయం. ఆ సమయంలో అందరు న్యాయవాదులు కోర్టులోనే ఉంటారు. కనుక ఆ ఉత్తర్వులు అనుసరించడం కింద కోర్టులలో సాధ్యపడవు. దీనిని నిరసిస్తూ ఈరోజు కృష్ణా జిల్లాలో ఉన్నటువంటి అన్ని బార్ అసోసియేషన్ సభ్యులు తమ విధులను బహిష్కరిస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ది బెజవాడ బార్ అసోసియేషన్ లో అంతకుముందు మరణించిన ఐదు గురు న్యాయవాదులకు పదిన్నర గంటలకు రిఫరెన్స్ నిర్వహించారు. ఈ రిఫరెన్స్ లో బార్ అసోసియేషన్ సభ్యులందరూ మాట్లాడి ఈ హైకోర్టు ఉత్తర్వులను మేమంతా ఖండిస్తున్నామని ముక్తకంఠంతో చెప్పారు. ఈ సందర్భంగా బెజవాడ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ ఏకే భాషా మాట్లాడుతూ హైకోర్టు వారు ఇచ్చిన ఈ ఉత్తర్వులను వ్యతిరేకిస్తున్నామని, అంతే కాకుండ బెజవాడ బార్ అసోసియేషన్ సభ్యులు ఎవరైనా మరణిస్తే వారి దహన సంస్కారాల కొరకు పదివేల రూపాయలు బార్ అసోసియేషన్ నుంచి పంపిస్తామని మరియు వెనకబడిన న్యాయవాదుల కోసం పర్మనెంట్ ఫండ్ ఏర్పాటు చేయటం కోసం కార్యాచరణ కు తీర్మానం చేస్తున్నామని ప్రకటించారు. ఈ సందర్భంగా బెజవాడ బార్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.



# రక్తదానం చేసిన రెజొనెన్స్ విద్యార్థులకు అభినందనలు

**మైలవరం సెప్టెంబర్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా మైలవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో మైలవరం పట్టణంలోని రెజొనెన్స్ అకాడమీ )కి చెందిన 18 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన విద్యార్థులను రెజొనెన్స్ అకాడమీ అధినేత కె.వెంకటేశ్వరరావు, సీఈఓ గౌతమ్ , ఏజిఎం యమ్.గురు ప్రసాద్ , ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు అభినందించారు.




# దేశ సమగ్ర అభివృద్ధికి మార్గదర్శకులు ప్రధాని మోడీ

**బిజెపి ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 18 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ లో భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినం సందర్భంగా,భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు సేవా పక్షం కార్యక్రమాల భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా సేవా పక్షం కన్వీనర్ రాధాకృష్ణ యాదవ్ అధ్యక్షతన మియాపూర్ డివిజన్ ఆర్.బి.ఆర్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చూసిన రక్తదాన శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు,ఎమ్మెల్సీ అంజిరెడ్డి రెడ్డి,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ,మన ప్రియతమ ప్రధాని పుట్టినరోజు వంటి విశిష్ట సందర్భాలను ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో జరపడం ఎంతో గర్వకారణం అని పేర్కొన్నారు. యువత పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేయడం ప్రశంసనీయమని అభినందించారు.రక్తదానం అనేది ప్రాణదానం వంటిదని,ఒకరి రక్తం మరొకరి ప్రాణాన్ని కాపాడగలదని గుర్తుచేస్తూ,ప్రతి ఒక్కరూ కనీసం సంవత్సరంలో ఒకసారి అయినా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.




ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆలోచనలు ఎల్లప్పుడూ సేవ, సమర్పణ,సమగ్రాభివృద్ధి వైపు దారితీస్తాయని పేర్కొంటూ, స్వచ్ఛ భారత్,బేటీ బచావో %-% బేటీ పడావో,ఉజ్వల యోజన, జనధన్ యోజన,ఆయుష్మాన్ భారత్ వంటి పథకాల ద్వారా కోట్లాది ప్రజల జీవితాలను మార్చిన దూరదృష్టి నాయకుడు మోదీ అని అన్నారు.సబ్కా సాథ్%-%సబ్కా వికాస్%-%సబ్కా విశ్వాస్%-%అనే నినాదంతో మోదీ దేశ సమగ్రాభివృద్ధికి మార్గదర్శకమని, ఆయన యువతకు ప్రేరణ,రైతులకు బలం,పేదలకు భరోసా,దేశానికి రక్షకుడని ప్రశంసించారు.ఈ రక్తదాన శిబిరంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కంటెస్టెంట్ కార్పొరేటర్లు,రాష్ట్ర నాయకులు,సీనియర్ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,రంగారెడ్డి జిల్లా ఆఫీస్ బేరర్స్, సేవా పక్షం కన్వీనర్స్,మహిళా మోర్చా,యువమోర్చా, ఎస్టీ మోర్చా నాయకులు మరియు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188